

నేడు స్వచ్ఛ సర్వేక్షణ్ ఫలితాలు విడుదల

- జీవీఎంసీకి జాతీయ స్థాయి పురస్కారం లభించే అవకాశం

విశాఖపట్నం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛ సర్వేక్షణ్-2023 ఫలితాలను కేంద్ర ప్రభుత్వం గురువారం విడుదల చేయనున్నది. ఢిల్లీలో కేంద్ర గృహ, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి హర్దీప్‌సింగ్ పురి ఫలితాలను విడుదల చేయనున్నారు. దేశవ్యాప్తంగా 4,500 నగరాలు పాల్గొన్న ఈ పోటీలో జీవీఎంసీ అవార్డుకు ఎంపికైనట్టు అధికారులకు కేంద్రం నుంచి సమాచారం అందింది. అవార్డును అందుకునేందుకు రావాల్సిందిగా ఆహ్వానం అందడంతో మేయర్ గొలగాని హరివెంకటకుమారి, కమిషనర్ సాయికాంత్‌వర్మ, తదితరులు ఢిల్లీ వెళ్లారు.

దీవెన కోసం తిప్పలు

రెండు వారాల క్రితం బటన్ నొక్కిన ముఖ్యమంత్రి



- ఇప్పటికీ వేలాది మంది విద్యార్థులకు అందని జగనన్న విద్యా దీవెన డబ్బులు
- విద్యార్థి, తల్లి...ఉమ్మడి ఖాతా ప్రారంభించలేదనే కారణంతో కొంతమందికి నిలిపివేత
- సచివాలయంలో వెరిఫికేషన్ చేయించుకోలేదని మరికొందరికి...
- అన్ని వివరాలు సమర్పించినా ఇంకొంతమందికి అందని వైనం
- మరోవైపు కళాశాలల నుంచి ఒత్తిడి
- గతంలో మాదిరిగా కాలేజీలకే నేరుగా చెల్లిస్తే తమకు ఈ ఇబ్బందులు తప్పుతాయంటున్న తల్లిదండ్రులు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

'జగనన్న విద్యా దీవెన' పథకానికి సంబంధించి నిధులు విడుదల చేస్తున్నట్టు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బటన్ నొక్కుతున్నారు గానీ...చాలామంది విద్యార్థులకు సొమ్ములు జమ కావడం లేదు. 2022-23 విద్యా సంవత్సరం చివరి త్రైమాసికానికి సంబంధించి విద్యా దీవెన నిధుల విడుదలకు డిసెంబరు నెల 29న సీఎం బటన్ నొక్కారు. జిల్లాలో 35,282 మంది విద్యార్థులకు రూ.26.75 కోట్లు మంజూరైనట్టు అధికారులు ప్రకటించారు. అయితే సీఎం బటన్ నొక్కి రెండు వారాలు దాటుతోంది. కానీ, ఇప్పటికీ జిల్లాలోని ఐదు వేల మందికిపైగా విద్యార్థులకు డబ్బులు జమ కాలేదు. ఇందుకు మూడు కారణాలు చూపుతున్నారు. ఇందులో మొదటిది జాయింట్ అకౌంట్ ఓపెన్ చేయకపోవడం. గతంలో ఎన్నడూ లేని విధంగా తల్లి, విద్యార్థి కలిపి జాయింట్ అకౌంట్ ఓపెన్ చేయాలని ప్రభుత్వం ఇటీవల సూచించింది. గతంలో తల్లి పేరుతో ఉన్న అకౌంట్‌కు డబ్బులు జమ అయ్యేవి. కానీ, ఈ ఏడాది నుంచి జాయింట్ అకౌంట్ ఉండాలంటూ నిబంధన విధించింది. అయితే, జాయింట్ అకౌంట్ 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఫీజులు చెల్లించేటప్పుడు పరిగణనలోకి తీసుకుంటామని, పాత బకాయిలను తల్లి ఖాతాల్లోనే జమ చేస్తామని అధికారులు చెప్పారు. దీంతో చాలామంది విద్యార్థులు ఇంకా జాయింట్ అకౌంట్ ఓపెన్ చేయలేదు. ప్రభుత్వం గత విద్యా సంవత్సరానికి సంబంధించిన మొత్తాన్ని కూడా జాయింట్ అకౌంట్ ఉంటేనే జమ చేస్తోంది. ఈ కారణంతో వేలాది మంది విద్యార్థులకు డబ్బులు అందలేదు. అధికారులు వద్దకు వెళితే గానీ...విద్యార్థులకు అసలు విషయం తెలియలేదు. ఇప్పుడు హడావిడిగా అకౌంట్ ఓపెన్ చేసే పనిలో అధికారులు ఉన్నారు. దీనికి నిర్దిష్ట గడువు లేదని, ఎప్పుడైనా ఓపెన్ చేసుకోవచ్చునని అధికారులు చెబుతున్నారు.



వెరిఫికేషన్ కాకపోవడంతో పెండింగ్..

ఇక జిల్లాలో మరో రెండు వేల మందికిపైగా విద్యార్థులకు వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తికాకపోవడంతో డబ్బులు జమ కాలేదు. సచివాలయంలో పనిచేసే వెల్ఫేర్ అసిస్టెంట్‌కు విద్యార్థి...తన ఆధార్ నంబర్, జాయింట్ అకౌంట్ వివరాలు ఇస్తే నవశకం లాగిన్‌లో ఫైవ్ స్టెప్ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తిచేస్తారు. ఈ ప్రక్రియ పూర్తయిన తరువాత విద్యార్థులకు డబ్బులు జమ అవుతాయి. అయితే, విద్యా దీవెన పథకాన్ని అమలులోకి తీసుకువచ్చిన మొదటి ఏడాది మాత్రమే వెరిఫికేషన్ చేశారు. ఆ తరువాత నుంచి యథావిధిగానే డబ్బులు చెల్లిస్తున్నారు. మళ్లీ, ఇప్పుడు వెరిఫికేషన్ నిబంధన పెట్టారు. ఈ సమాచారం విద్యార్థులకు తెలియకపోవడంతో చాలామంది సచివాలయాలకు వెళ్లలేదు. వలంటీర్లు కూడా ఈ విషయాన్ని చెప్పలేదు. దీంతో వందలాది మంది విద్యార్థులకు డబ్బులు జమ కాలేదు.

నిలిచిన చెల్లింపులు

ఇకపోతే, అన్నీ సవ్యంగా ఉన్నా మరికొందరికి చెల్లింపులు నిలిచాయి. వివరాలన్నీ సక్రమంగా ఉన్నప్పటికీ చెల్లింపులు జరగని విద్యార్థులు ప్రతి సచివాలయ పరిధిలో ఉన్నారు. ఏదిఏమైనా గడిచిన విద్యా సంవత్సరానికి సంబంధించిన ... మిగతా 6వ పేజీలో



రన్‌వేపై చంద్రబాబునాయుడుకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే గణబాబు

చంద్రబాబుకు స్వాగతం

గోపాలపట్నం, జనవరి 10:



'రా...కదలిరా...' పేరుతో విజయనగరం జిల్లా బొబ్బిలిలో ఏర్పాటుచేసిన సభలో పాల్గొనడానికి విచ్చేసిన తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడుకు బుధవారం విశాఖ పట్నం విమానాశ్రయంలో పార్టీ నాయకులు స్వాగతం పలికారు. మధ్యాహ్నం 12 గంటలకు ప్రత్యేక విమానంలో హైదరాబాద్ నుంచి విశాఖ చేరుకున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయు డుకు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌లకు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే పి.గణబాబు విమానాశ్రయంలోని రన్‌వేపై స్వాగతం పలికారు. అనంతరం చంద్రబాబు, లోకేశ్‌లు హెలికాప్టర్‌లో బొబ్బిలి బయలుదేరి వెళ్లారు.

వలంటీర్లకు వైసీపీ నేతల వల

ఎన్నికల్లో ఉపయోగపడతారని తాయిలాలు

- వలంటీర్లు, సచివాలయాల సిబ్బందికి ముత్తంశెట్టి సంక్రాంతి కానుకలు
- ఉద్యోగావకాశాలు కల్పిస్తామంటూ 'నార్త్' ఇన్‌చార్జి కేకే రాజు కార్యాలయంలో తాజాగా ఇంటర్వ్యూలు
- 70 మంది హాజరు... 16 మంది 'ఐ ప్యాక్'కు ఎంపిక



వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులకు కానుకలు అందిస్తున్న భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు (ఫైల్ ఫొటో)

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

సాధారణ ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో వార్డు/గ్రామ వలంటీర్లపై వైసీపీ నేతల కన్ను పడింది. వలంటీర్ల ద్వారా ఓటర్ల వివరాలు, కుటుంబాల నేపథ్యం, ఏ పార్టీకి మొగ్గు చూపుతున్నారనే సమాచారం పక్కాగా తెలుసుకోవచ్చు. అవసరమైతే ఓటర్లకు డబ్బుల పంపిణీ వంటి కార్యక్రమాలకు కూడా సహకారం తీసుకోవచ్చు. ఇలా అన్ని విధాలుగా ఉపయోగపడతారనే ఉద్దేశంతోనే వారిని మచ్చిక చేసుకోవడానికి వైసీపీ ఎమ్మెల్యేలు/సమన్వయకర్తలు అప్పుడే ప్రయత్నాలు ప్రారంభించారు. దీనికి భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మంగళవారం శ్రీకారం చుట్టారు. పీఎం పాలెంలోని కల్యాణ మండపంలో నాలుగు వార్డులకు చెందిన 800 మంది వలంటీర్లను, సచివాలయ సిబ్బందిని పిలిచి వారందరికీ సంక్రాంతి సందర్భంగా నూతన వస్త్రాలు అందించారు. వారి సేవలను కొనియాడారు. పార్టీకి నమ్మకంగా పనిచేస్తున్నారని, ఇదే అనుబంధం కొనసాగించాలని కోరారు. ఇక ఉత్తర నియోజకవర్గం విషయానికి వస్తే ఇక్కడ పార్టీ సమన్వయకర్త కేకే రాజు మరో అడుగు ముందుకు వేశారు. వలంటీర్లకు ఏకంగా ఉద్యోగాలే ఇస్తామని ఆశలు కల్పించారు. వలంటీర్లలో డిగ్రీ పాసై, కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్నవారు ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ఆయా గ్రూపుల్లో పిలుపునిచ్చారు. దీనికి స్పందించి సుమారు 70 మంది వలంటీర్లు బుధవారం ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. వారిలో సుమారు 16 మందికి తొలి విడతగా ఉద్యోగాలు అవకాశాలు కల్పించనున్నట్టు తెలిపారు. వైసీపీకి తెర వెనుక సేవలు అందిస్తున్న ఐ ప్యాక్‌కు కొంతమంది సిబ్బంది అవసరమని, వారి కోసం ఈ నియామకాలు చేస్తున్నామని, నెలకు రూ.15 వేలు ఇస్తామని వలంటీర్లకు తెలిపారు. ఇలా దశల వారీగా అవకాశం కల్పిస్తామని, ఐ ప్యాక్‌లో అవకాశాలు లేకపోతే, తామే కొందరిని తీసుకుంటామని భరోసా ఇచ్చినట్టు తెలిసింది.

అసెంబ్లీ ఎన్నికలు ముగిసేంత వరకు తాము చెప్పినట్టు పనిచేయాల్సి ఉంటుందని, ఓటర్ల జాబితాల తయారీ, ఇంటింటికీ అభ్యర్థి తరఫున ప్రత్యేక ప్రచారం, ఆ తరువాత ఇతరత్రా కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుందని, ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న గౌరవ వేతనానికి సమానంగా తాము జీతం ఇస్తామని చెబుతున్నారు. అంటే నగరంలో వైసీపీ అభ్యర్థులు ప్రభుత్వం తరఫున పనిచేస్తున్న వలంటీర్లను వారి స్వప్రయోజనాలకు ఉపయోగించుకోవడానికి సిద్ధమవుతున్నారు. ఇందుకు ఎంతవరకు నిబంధనలు అంగీకరిస్తాయనేది జిల్లా అధికారులే తేల్చాలి. ఆది నుంచి వలంటీర్లను వైసీపీ నేతలు తమ పార్టీ మనుషుల్లా చూస్తోంది. ఇప్పుడు ఎన్నికలకు ఉపయోగించుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. దీనిని ఎన్నికల సంఘం ఆమోదిస్తుందా? చర్యలు తీసుకుంటుందా? అనేది వేచి చూడాలి.

ఎంపీ అభ్యర్థిగా బొత్స ఝాన్సీ?

పార్టీ వర్గాల్లో విస్తృత ప్రచారం

- నేడో రేపో అధికారికంగా ప్రకటించే అవకాశం?

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం విశాఖపట్నం ఎంపీ అభ్యర్థిగా మంత్రి బొత్స సత్యనారాయణ భార్య ఝాన్సీలక్ష్మి పేరు ఖరారు చేసినట్టు బుధవారం జోరుగా ప్రచారం జరిగింది. గురువారం లేదా శుక్రవారం విడుదల చేసే మూడో జాబితాలో ఆమె పేరు ఉన్నట్టు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈసారి జాబితాలో జిల్లాలో ఎవరెవరికి టికెట్లు దక్కుతాయనే దానిపై పార్టీ నేతలు, ఆశావహుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

నగర పరిధిలో వైసీపీకి అంత పట్టులేదు. 2019 ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ గాలి వీచినా నగరంలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలను టీడీపీ కైవసం చేసుకుంది. విశాఖ ఎంపీ స్థానానికి ముక్కోణ పోటీ జరగడంతో వైసీపీ అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ స్వల్ప మెజారిటీతో టీడీపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్‌పై గెలుపొందారు. అయితే ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ ఈసారి అసెంబ్లీకి పోటీ చేసేందుకు ఆసక్తి చూపడంతో అధిష్ఠానం ఇటీవల తూర్పు నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించింది. దీంతో అధికార పార్టీ ఎంపీ అభ్యర్థిని కొత్తగా చూసుకోవాల్సి వచ్చింది. కొంతమంది నేతలను అడిగినా ఎంపీగా పోటీ చేసేందుకు ఆసక్తి చూపలేదు. ఈ నేపథ్యంలోనే పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావులను ఎంపీగా పోటీ చేయాల్సిందిగా అధిష్ఠానం కోరగా.. ఇద్దరూ ససేమిరా అన్నట్టు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. దీంతో పొరుగు జిల్లాకు చెందిన మంత్రి బొత్స సత్యనారాయణ సతీమణి, విజయనగరం మాజీ ఎంపీ ఝాన్సీ పేరును అధిష్ఠానం దాదాపు ఖరారు చేసినట్టు పార్టీలో ప్రచారం జరుగుతోంది. అయితే పొరుగు జిల్లా నుంచి అభ్యర్థిని తీసుకురావాలనే ప్రతిపాదనపై పార్టీలో కొంతమంది నాయకులు అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. గత నాలుగున్నరేళ్లుగా ఏనాడూ విశాఖ రాజకీయాల్లో కనిపించని ఆమెను ఎన్నికలకు మూడు నెలల ముందు తీసుకొచ్చి అభ్యర్థిగా దింపడం వల్ల ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు.

పారిశుధ్య కార్మికుల సమ్మె విరమణ

- కొన్ని డిమాండ్లకు ప్రభుత్వం అంగీకారం
- నేటి నుంచి విధుల్లోకి కార్మికులు

విశాఖపట్నం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): పారిశుధ్య కార్మికులు సమ్మె విరమించారు. గురువారం నుంచి విధులకు హాజరుకానున్నట్టు సంఘం నాయకులు తెలిపారు. సమస్యలపై నగరంలోని జీవీఎంసీ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ పారిశుధ్య కార్మికులు గత నెల 26 నుంచి సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. దీంతో చెత్త పేరుకుపోయి పారిశుధ్యం క్షీణించింది. జనం తీవ్రఇబ్బందులు పడ్డారు. కార్మిక సంఘాల నేతలతో బుధవారం ప్రభుత్వం జరిపిన చర్చల్లో కొన్ని డిమాండ్లను అంగీకరించడంతో కార్మికులు సమ్మెను తాత్కాలికంగా విరమించారు.

అంగన్‌వాడీలకు నోటీసులు

ఇళ్ల వద్ద లేకుంటే కుటుంబ సభ్యులకు అందజేత



జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

- ...వారు తీసుకోవడానికి నిరాకరిస్తే గోడలకు అంటిస్తున్న సచివాలయ సిబ్బంది/వీఆర్‌ఓలు
- బాధ్యతలను విస్మరించినందుకు విధుల నుంచి ఎందుకు తొలగించకూడదో పది రోజుల్లో వివరణ ఇవ్వాలని పేర్కొన్న అధికారులు

విశాఖపట్నం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): డిమాండ్ల సాధన కోసం నెల రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బందికి అధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నారు. ఉద్యోగులు ఇంటి వద్ద లేకుంటే వారి కుటుంబ సభ్యులకు అందజేస్తున్నారు. ఒకవేళ ఇంట్లో ఎవరూ లేకపోయినా, కుటుంబ సభ్యులు తీసుకునేందుకు ... మిగతా 6వ పేజీలో

తక్షణం విధుల్లో చేరండి

సమగ్ర శిక్షా ఉద్యోగులపై విద్యా శాఖ ఒత్తిడి

నవంబరు నెల జీతాలు ఇవ్వని ప్రభుత్వం

విశాఖపట్నం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): తక్షణం విధుల్లో చేరాలని సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులను విద్యాశాఖ అధికారులు ఆదేశించారు. జిల్లాలో సమగ్ర శిక్షా అభియాన్‌లో 320 మంది పనిచేస్తున్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వారంతా ఇరవై రోజులుగా సమ్మెలో ఉన్నారు. అయితే విధుల్లో చేరాలని వారం క్రితం విద్యా శాఖ నోటీసులు జారీచేసినా ఉద్యోగులు పట్టించుకోలేదు. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి జిల్లా విద్యాశాఖ కార్యాలయంతో సమగ్ర శిక్షా ఉద్యోగులతో విద్యాశాఖాధికారి ఎల్.చంద్రకళ, సమగ్రశిక్షా అభియాన్ అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు సమావేశ మయ్యారు. రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లో ఉద్యోగులు విధుల్లో చేరిపోయారని, జిల్లాలో కూడా ఆందోళన విరమించాలని కోరారు. డిమాండ్ల సాధనకు ఆందోళన చేస్తున్నామని, ఒకటి, రెండు రోజుల్లో ప్రభుత్వంతో చర్చలు జరగనున్నాయని అప్పటి వరకు తమకు సమయం ఇవ్వాలని ఉద్యోగులు కోరారు. అయితే అధికారులు మాత్రం ససేమిరా అంటూ తక్షణమే విధుల్లో చేరాలని ... మిగతా 6వ పేజీలో

కార్పొరేటర్లకు వైసీపీ బుజ్జగింపు

గాజువాక, 'సౌత్', 'నార్త్' కార్పొరేటర్లతో వేర్వేరుగా సుబ్బారెడ్డి సమావేశం

- దక్షిణంలో ముగ్గురు డుమ్మా
- వాసుపల్లికి టికెట్ ఇస్తే సహకరించబోమన్న మిగిలినవారు..
- నాగిరెడ్డికి టికెట్ ఇవ్వాల్సిందిగా అక్కడ కార్పొరేటర్లు విజ్ఞప్తి

విశాఖపట్నం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): వైసీపీ అధిష్ఠానం పార్టీలో అసంతృప్తి నేతలను బుజ్జగించే పనిలో పడింది. జీవీఎంసీ పరిధిలో పలువురు కార్పొరేటర్లు పార్టీ పట్ల, నియోజకవర్గ సమన్వయకర్తలు/ఎమ్మెల్యేల తీరుపై బహిరంగంగా అసంతృప్తి వ్యక్తంచేస్తుండడంతో పరిస్థితులను చక్కదిద్దాలని పార్టీ ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి నిర్ణయించారు. ఈ మేరకు బుధవారం ఎండాడలోని పార్టీ కార్యాలయంలో గాజువాక, దక్షిణ, ఉత్తర నియోజకవర్గాలకు చెందిన నేతలు, కార్పొరేటర్లతో వేర్వేరుగా సమావేశమయ్యారు. దక్షిణ నియోజక వర్గానికి చెందిన కార్పొరేటర్లు ఉరుకూటి నారాయణరావు, చెన్నా జానకిరామ్, విల్లూరి భాస్కరరావులు సమావేశానికి హాజరుకాలేదు. సమావేశానికి హాజరైన వారిలో మాసిపోగు మేరీజోన్స్ భర్త రాజు, అప్పలకొండ, బిపిన్‌జైన్‌లు వచ్చే ఎన్నికల్లో వాసుపల్లికి టికెట్టు ఇస్తే సహకరించేది లేదంటూ సుబ్బారెడ్డి ఎదుటే స్పష్టంచేసినట్టు తెలిసింది. గాజువాక నియోజకవర్గంలో కూడా పలువురు ... మిగతా 6వ పేజీలో

న్యాయవాదుల నిరసన



బుధవారం ర్యాలీ నిర్వహిస్తున్న న్యాయవాదులు

- కలెక్టరేట్ ముట్టడికి యత్నం
- భూ యాజమాన్య హక్కు చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్

రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చిన భూ యాజమాన్య హక్కు చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ బుధవారం విశాఖపట్నం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కలెక్టరేట్ ముట్టడికి యత్నించారు. కలెక్టరేట్ లోపలకు వెళ్లేందుకు యత్నించడంతో పోలీసులు గేట్లు వేసేశారు. అయితే కొంతమంది ప్రధాన గేటు పైనుంచి కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రవేశించి, మరో (ఇన్నర్) గేటును తెరిచారు. దాంతో నినాదాలు చేసుకుంటూ న్యాయవాదులు లోపలకు వెళ్లారు. కానీ, కలెక్టర్ కార్యాలయంలోకి వెళ్లకుండా పోలీసులు తలుపులు మూసివేశారు. న్యాయవాదులు పోర్టికో వద్ద బైఠాయించి నినాదాలు చేశారు. చివరకు జాయింట్ కలెక్టర్‌ను కలిసేందుకు ఐదుగురు న్యాయవాదులను పోలీసులు అనుమతించారు. భూహక్కుదారులకు రక్షణ లేకుండా చేసే చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ జేసీ విశ్వనాథన్‌కు న్యాయవాదులు వినతిపత్రం సమర్పించారు. .7లో

టీడీపీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

టీడీపీ ఉత్తర నియోజకవర్గ ఇన్‌చార్జి చిక్కాల విజయ్‌బాబు

అక్కయ్యపాలెం, జనవరి 10: విశాఖ ఉత్తర నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు దేవరాపల్లిలో జరిగిన వన సమారాధన కార్యక్రమానికి బుధవారం తరలి వెళ్లారు. అక్కడ ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉత్తర నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి చిక్కాల విజయ్‌బాబు మాట్లాడుతూ, రానున్న ఎన్నికల్లో పార్టీ బలోపేతం చేసి అధికారం చేపట్టేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈతలపాక సుజాత, కుట్టా కార్తీక్, సనపల వరప్రసాద్, అకిరెడ్డి జగదీష్, కొయిలాడ వెంకటేష్, వాసుపల్లి రాజు, పొలమరశెట్టి శ్రీనివాసరావు, గొలగాని సౌజన్య బొడ్డేటి మోహన్, భరణికానరాజు తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ జోసెఫ్‌లో విశ్వహిందీ దినోత్సవం

జ్ఞానాపురం, జనవరి 10: స్థానిక సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో బుధవారం విశ్వ హిందీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల హిందీ ఆచార్య డాక్టర్ పీకే జయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి తమిళనాడు కేంద్రీయ విశ్వవిద్యాలయం హిందీ ఆచార్య ఎస్.వి.ఎస్.ఎస్. నారాయణరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.అనంతరం ప్రతిభ 17వ సంచికను ప్రిన్సిపాల్ సిస్టర్ షైజీ, ముఖ్య అతిథి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు నిర్వహించిన వ్యాసరచన, కవిత, కథా రచన పోటీల్లో గెలుపొందిన వారికి జ్ఞాపికలు, సర్టిఫికెట్లు అందజేశారు.అధ్యాపకులు ఎస్.దీప్తి, అనుసువా, చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

జాతీయ క్రాస్ కంట్రీ టోర్నీకి విశాఖ అథ్లెట్లు

విశాఖపట్నం (స్పోర్ట్సు), జనవరి 10: బీహార్ రాష్ట్రంలోని గయలో ఈనెల 16 నుంచి జరిగే 58వ జాతీయ క్రాస్ కంట్రీ చాంపియన్‌షిప్ మీట్‌లో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ జట్టుకు విశాఖకు చెందిన 14 మంది అథ్లెట్లు ప్రాతినిధ్యం వహిస్తున్నట్టు విశాఖ అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.నారాయణరావు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులను సంఘం అధ్యక్షు డు డి.నాగేశ్వరరావు, ఇతర ప్రతినిధులు అభినందించారు.

క్యాన్సర్ పరీక్షల వైద్య శిబిరం

అక్కయ్యపాలెం, జనవరి 10 : ధాన్‌ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ క్యాన్సర్ ఆస్పత్రి సహకారంతో గ్రేటర్ 44వ వార్డు ముస్లిం తాటిచెట్లపాలెంలోని సామాజిక భవనంలో మహిళలకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల వైద్యశిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ ఫ్లోర్‌లీడర్ బాణాల శ్రీనివాసరావు హాజరై ఈ శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ హెల్త్ కో ఆర్డినేటర్ కె. మురళీకృష్ణ, ఆస్పత్రి వైద్యుడు హరికృష్ణ, ఫెడరేషన్ కో ఆర్డినేటర్, కె.వసంత, సబిదా, మాధవి, గోపి పాల్గొన్నారు.

వెలమ సంఘానికి స్థలం కేటాయించాలి

సీతమ్మధార, జనవరి 10: ప్రభుత్వం విశాఖపట్నం వెలమ సం క్షేమ సంఘ కమ్యూనిటీ భవనానికి స్థలం కేటాయించేలా ప్రజా ప్రతినిధులంతా కృషి చేయాలని వెలమ సంక్షేమ సంఘం స్థల సేకరణ కమిటీ (సెంట్రల్ ఆర్గనైజేషన్) ప్రతినిధులు కోరారు. సీతమ్మధారలోని వెలమ భవనంలో వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చుక్కా చినబాబు ఆధ్వర్యంలో స్థల సేకరణ కమిటీ సభ్యులు తైనాల విజయ్‌కుమార్, చొక్కాకుల వెంకటరావు, యర్ర సన్యాసినాయుడు, అల్లు శంకరరావు, బండారు రామకృష్ణ, మిడతాన బాపునాయుడు చర్చించారు.

వివేకానందుని బోధనలు ఆచరణీయం

కంచరపాలెం, జనవరి 10 : స్వామి వివేకానంద బోధనలు యువతకు అనుసరణీయమని రామకృష్ణా మిషన్ స్వామి గీతాసారానంద అన్నారు. కంచరపాలెం ప్రభుత్వ కెమికల్ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం వివేకానంద స్వామి జయంతి ఉత్సవాల ముగింపు కార్య క్రమంలో స్వామి గీతాసారానంద ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులతో మాట్లాడారు. జాగృతి కాంపిటేషన్స్‌ల ప్రతిభ చూపిన 370 మందికి ప్రతిభ పురస్కారాలను అందజేశారు.

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జితో జిల్లా నేతలు భేటీ

మహారాణిపేట, జనవరి 10: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిగా నూతనంగా నియమితులైన మాణిక్యంఠాకూర్‌ను బుధ వారం విశాఖ జిల్లా ఆ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడలో పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు గొం పా గోవిందరాజు ఆధ్వర్యంలో ఠాకూరుతో వారు సమావేశమయ్యారు. ఆయనతో జిల్లాలో పార్టీ పరిస్థితులపై చర్చించారు.

నేటితో ముగియనున్న మార్గశిర మాస ఉత్సవాలు

జగదాంబ కూడలి, జనవరి 10: వన్‌టౌన్‌లోని కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిరమాస ముగింపు ఉత్సవాలు ముగింపు పురష్కరించుకుని అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. చివరి గురువారం కావడంతో దర్శనాలకు అధిక సంఖ్య భక్తుల వచ్చే అవకాశం ఉంది. దీంతో ఇబ్బంది తలెత్తకుండా క్యూలైన్లు ఏర్పాటు చేశారు. బుధవారం అర్ధరాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఒంటి గంట సమయంలో భక్తులకు దర్శనం అవకాశం కల్పిస్తారు. సహస్రఘటాభిషేకం గురువారం సాయంత్రం 4 గంటలకు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆలయంలో దర్శనాలను రాత్రి 7 వరకు నిలిపివేస్తామని ఈవో కె.శిరీష తెలిపారు.

కిటకిటలాడిన రైళ్లు, బస్సులు

- » ప్రారంభమైన సంక్రాంతి సందడి
- » రత్నాచల్, గోదావరి ఎక్స్‌ప్రెస్‌లకు రద్దీ
- » కిక్కిరిసిన ద్వారకా కాంప్లెక్స్
- » టికెట్ కౌంటర్ల వద్ద బారులు
- » 130 ప్రత్యేక బస్సులు నడిపిన పీటీడీ అధికారులు


రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ వద్ద రద్దీ


బస్సు ఎక్కేందుకు అవస్థలు

విశాఖపట్నం, జనవరి 10: సంక్రాంతి సందర్భంగా బుధవారం విశాఖ రైల్వేస్టేషన్ ప్రయాణికులతో కిటకిటలాడింది. ఉదయం 6.15 గంటలకు బయలుదేరే జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌నుంచి సాయంత్రం గోదావరి ఎక్స్‌ప్రెస్ వరకు రద్దీ కొనసాగింది. కోస్తాంధ్ర, ఉత్తరాంధ్రలోని విజయవాడ, రాజమండ్రి, శ్రీకాకుళం ప్రాంతాలకు వెళ్లే రైళ్లు కిక్కిరిసిపోయాయి. విజయవాడ పరిసర ప్రాంతాలకు కొంతమంది విశాఖ-లింగంపల్లి జన్మభూమి, విశాఖ- గుంటూరు సింహాద్రి రైళ్లను ఆశ్రయించారు. ఇక శ్రీకాకుళం రోడ్డు, పలాస, సోంపేట, ఇచ్ఛాపురం వైపు వెళ్లేవారు మధ్యాహ్నం 3.20 గంటలకు విశాఖ-భువనేశ్వర్ ఇంటర్‌సిటీలో బయలుదేరారు.

రత్నాచల్‌కు అసాధారణ రద్దీ

విజయవాడ రత్నాచల్ మధ్యాహ్నం 12.15 గంటలకు విశాఖ చేరాల్సి ఉండగా, 1.10 గంటలకు వచ్చిం ది. 12.55 గంటలకు ఇక్కడి నుంచి బయలుదేరాల్సిన రైలు 1.40 గంటల సమయంలో ప్లాట్‌ఫామ్ విడిచిపెట్టింది. ఈ రైలును ఆశ్రయించిన వారిలో అధికశాతం విద్యార్థులు. వివిధ కళాశాలల్లో చదువుతూ హాస్టల్స్‌లో ఉన్నవారంతా విజయవాడ, రాజమండ్రి, సామర్లకోట, నిడదవోలు, తాడేపల్లిగూడెం తదితర ప్రాంతాలకు బయలుదేరడంతో రైలు కిటకిటలాడింది. సాయంత్రం గోదావరి ఎక్స్‌ప్రెస్ పరిస్థితి ఇలానే ఉంది.

కిక్కిరిసిన ద్వారకా కాంప్లెక్స్

ద్వారకాబస్‌స్టేషన్: సంక్రాంతి ప్రయాణికుల తాకిడితో బుధవారం ఆర్టీసీ 130 ప్రత్యేక సర్వీసులు నడిపింది. హైదరాబాద్ నుంచి విశాఖకు 10, విజయవాడ నుంచి విశాఖకు పది, విశాఖ నుంచి రాజమండ్రికి 10, కాకినాడకు 5, శ్రీకాకుళం 50, విజయనగరం 20, బొబ్బిలి 15, సాలూరు 15 బస్సులు ఆపరేట్ చేసింది. దీంతో టికెట్ బుకింగ్ కౌంటర్లు నిండిపోయాయి. ప్రయాణికుల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఉదయం ఆరు గంటల నుంచే బుకింగ్ కౌంటర్లు పనిచేశాయి. వాల్తేరు, మద్దిలపాలెం, విశాఖడిపోమేనేజర్లు, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్లు సిటీ, ఎక్స్‌ప్రెస్, ఆల్ట్రాడీలక్స్, మెట్రో సర్వీసులను సిద్ధం గా ఉంచారు. డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ జి. సత్యనారాయణ, రీజనల్ మేనేజర్ ఎ.అప్పలరాజు పర్యవేక్షించారు.

'కౌన్సిల్ చర్య అప్రజాస్వామికం'


మాట్లాడుతున్న జనసేన కార్పొరేటర్ నాగరాజు

అల్లిపురం, జనవరి 10: జీవీఎంసీ కౌన్సిల్‌లో అప్రజాస్వామికంగా తనను సస్పెండ్ చేశారని 32వ వార్డు కార్పొరేటర్, జనసేన నాయకులు కందుల నాగరాజు ఆరోపించారు. మంగళవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో పారిశుధ్య కార్మికుల సమస్యలపై ప్రశ్నించానని, దీనిపై సమాధానం చెప్పకుండా మేయర్ ఏకపక్ష నిర్ణయంతో తనను సస్పెండ్ చేశారన్నారు. వార్డుల్లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడం లేదని అన్నారు.వార్డులో రూ.32 లక్షలతో చేపట్టిన కల్యాణమండపం పనులను నిలిపివేశారని మండిపడ్డారు.

'సమావేశం మధ్యలో కమిషనర్ వెళ్లడం సరికాదు'

విశాఖపట్నం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ బడ్జెట్ సమావేశం జరుగుతుండగానే కమిషనర్ సాయికాంత్‌వర్మ అర్థాంతరంగా వెళ్లిపోవడం సరికాదని జనసేన కార్పొరేటర్లు అభిప్రాయపడ్డారు. జీవీఎంసీలోని జనసేన ఫ్లోర్‌లీడర్ కార్యాలయంలో ఆ పార్టీ ఫ్లోర్‌లీడర్ బీశెట్టి వసంతలక్ష్మి కార్పొరేటర్లు కందులనాగరాజు, మహ్మద్‌సాధిక్ మాట్లాడారు.

పాత సినిమాలు ప్రదర్శన

సీతంపేట: ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో వైజా గ్ ఫిల్మ్‌సొసైటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సినిమాలు ప్రదర్శనల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వైజాగ్ ఫిల్మ్ సొసైటీ కార్యదర్శి నరవ ప్రకాశరావు మాట్లాడుతూ, పాత సినిమాలు ఆణిముత్యాలని కొనియాడారు.

శ్రీ ప్రకాష్ విద్యానికేతన్‌లో సంక్రాంతి సంబరాలు


వివిధ వేషధారణల్లో చిన్నారులు

సీతమ్మధా ర, జనవరి 10: సీతమ్మధారలోని శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ పాఠశాల ఆవరణలో సం క్రాంతి సంబరాలను కన్నుల పండువగా నిర్వహించారు. ఆవరణను రంగవల్లులతో అలంకరించారు. భోగి మంటలతో పండగ వాతావరణం నెలకొంది. చిన్నారులకు భోగి పండ్లు పోశారు. గొబ్బెమ్మల చుట్టు తిరుగుతూనృత్యాలు చేశారు. హరిదాసుల కీర్తనలు, కొమ్ముదాసరుల దీవెనలు, గాలిపటాలు, డూడూ బసవన్నల ప్రదర్శనలు నిర్వహించారు. వివిధ రకాల వంటలతో కూడిన స్టాల్స్‌ను కూడా ఏర్పాటు చేశారు. రంగోలి పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. పాఠశాల డైరెక్టర్ చిట్టూరి వాసు ప్రకాష్ పాల్గొని విద్యార్థులు, ఉపాధ్యాయులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

'రైల్వేలో పాత పెన్షన్ కొనసాగించాలి'

మర్రిపాలెం, జనవరి 10: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త పెన్షన్ ను రద్దు చేసి, పాత విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బుధవారం స్థానిక ఇంజనీరింగ్ బ్రాంచివద్ద సిబ్బంది ధర్నా చేపట్టారు. ఆలిండియా రైల్వేమెన్స్ ఫెడరేషన్ జోనల్ సెక్రటరీ బి. దామోదరరావు,జోనల్‌అధ్యక్షుడు రావు,కార్యదర్శి సోమేశ్వరరావు ఉన్నారు.

ఆర్టీసీ ప్రయాణికులకు రాయితీ

ద్వారకాబస్‌స్టేషన్, జనవరి 10: సంక్రాంతి ప్రయాణికులకు ఆర్టీసీ ప్రత్యేక రాయితీని ప్రకటించింది. ఒకేసారి రాను పోను టికెట్‌ను బుక్ చేసుకుంటే చార్జీ మొత్తంలో పది శాతం రాయితీ ఇస్తున్నట్టు ప్రకటించింది. దూరప్రాంతాలతో పాటు జోనల్ పరిధిలోని రాజమండ్రి, కాకినాడ, శ్రీకాకుళం, విజయనగరం ప్రాంతాల సర్వీసులకు రాయితీ వర్తిస్తుందని ఆర్ఎం ఎ.అప్పలరాజు తెలిపారు.

అంగన్‌వాడీల వినూత్న నిరసన

సిరిపురం, జనవరి 10: అంగన్‌వాడీల నిరవధిక సమ్మె బుధవారం నాటికి 30వ రోజుకు చేరుకుంది. దీంతో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద కొనసాగుతున్న శిబిరంలో 30వ అంకె ఆకారంలో వినూత్న నిరసన తెలిపారు. వారి దీక్షలకు అఖిలపక్ష రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాల నేతలు సంఘీభావం తెలిపారు. ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ జనసేన పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. సీపీఎం, సీపీఐ, ఎస్‌యూసీఐ నాయకులు బి.పద్మ, ఎస్.కె.రెహ్మాన్, యూనియన్ అధ్యక్షులు వై.తులసి, వెంకటలక్ష్మి, శ్యామల, రామలక్ష్మి, సీఐటీయూ అధ్యక్ష, కార్యదర్శులు కేఎం శ్రీనివాసరావు, ఆర్కేఎస్వీ కుమార్, బి.జగన్ తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌ఎస్‌ఐలో హిందీ కవి సమ్మేళనం

విశాఖపట్నం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ఫిషరీస్ సర్వే ఆఫ్ ఇండియా (ఎఫ్‌ఎస్‌ఐ)లో గురువారం నిర్వహించిన హిందీ కవి సమ్మేళనానికి డీఆర్ఎం సౌరబ్ ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచం నలుమూలలా విస్తరించిన రాజభాష హిందీలో ప్రావీణ్యం సాధించడం, రచనలు చేయడం గొప్ప విషయమన్నారు. డి. భామిరెడ్డి అధ్యక్షత వహించగా మనోజ్ కుమార్ సాహూ, యు.శ్రీధర్, సిఫ్‌నెట్, నిఫాట్, ఆకాశవాణి, వీఎస్ కృష్ణా కాలేజీల ప్రతినిధులు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాల ఏర్పాట్లు పరిశీలన

విశాఖపట్నం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 12 నుంచి 15 వరకు ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ మైదానంలో బీజేపీ ఆధ్వర్యంలో జరగనున్న సంక్రాంతి సంబరాల ఏర్పాట్లను బుధవారం పార్టీ నాయకులు పరిశీలించారు. కన్వీనర్ రామకోటయ్య, పార్టీ నగర అధ్యక్షులు రవీంద్ర, పార్టీ నాయకులు కరణం నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

కిరండోల్ రైళ్లు జగదల్‌పూర్ వరకే...

విశాఖపట్నం, జనవరి 10: కేకే లైనులో దంతెవాడ-కామలూర్ స్టేషన్ల మధ్య భద్రతా నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో విశాఖ, కిరండోల్ మధ్య రైళ్లను విశాఖ, జగదల్‌పూర్ మధ్య నడిపించనున్నట్టు సీనియర్ డీసీఎం ఏకే త్రిపాఠి తెలిపారు. 18514 నంబరు గల నైట్ ఎక్స్‌ప్రెస్, 08551 నంబరు గల డే ఎక్స్‌ప్రెస్ ఈనెల 10,11 తేదీల్లో విశాఖ నుంచి జగదల్‌పూర్ వరకు...తిరుగు ప్రయాణంలో 18513 నంబరు నైట్, 08552 నంబరు గల డే ఎక్స్‌ప్రెస్ 11, 12 తేదీల్లో జగదల్‌పూర్- విశాఖ మధ్య నడుస్తాయన్నారు.

'ఉద్యోగ, కార్మికులకు రెండు అసెంబ్లీ స్థానాలు కేటాయించాలి'

విశాఖపట్నం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): వచ్చే ఎన్నికల్లో జిల్లాలోని రెండు అసెంబ్లీ స్థానాల ఉద్యోగ, కార్మికులకు కేటాయించాలని జీవీఎంసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ సెక్రటరీ వీవీ వామనరావు సీఎం జగన్‌కు లేఖ రాశారు. పెట్టుబడిదారులు, ధనవంతులు, సమాజంలో బలమైన వర్గాలకు చెందినవారికే టికెట్లు కేటాయించకుండా కార్మికులు, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు వీలుగా రెండు సీట్లను వారికి ఇవ్వాలన్నారు.

నేడు జడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు

విశాఖపట్నం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): జిల్లా పరిషత్ స్థాయీ సంఘ సమావేశాలు చైర్‌పర్సన్ సుభద్ర అధ్యక్షతన గురువారం జరుగుతాయని సీఈవో ఎం.పోలి నాయుడు తెలిపారు. ఉదయం రెండు, ఐదు, మధ్యాహ్నం 4, 6, 1,3,7 స్థాయీ సంఘ సమావేశాలు జరుగుతాయన్నారు.

బాలికపై అత్యాచారం కేసులో ఇద్దరి అరెస్టు

అదనపు ఎస్పీ ప్రతాప్ శివకిశోర్

చింతపల్లి, జనవరి 10: అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలంలోని ఒక గిరిజన గ్రామంలో పదకొండేళ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడి, హత్య చేసిన ఇద్దరిని అరెస్టు చేసినట్టు అదనపు ఎస్పీ కె.ప్రతాప్ శివకిశోర్ తెలిపారు. సబ్ డివిజన్ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల రెండో తేదీ ఉదయం ఇంట్లో ఒంటరిగా ఉన్న బాలికను గ్రామానికి చెందిన పాంగి రమేశ్ (19) పక్కనే ఉన్న ఇంట్లోకి లాక్కెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడన్నారు. ఈ విషయం బాలిక బయటకు చెబుతుందనే భయంతో తన స్నేహితుడు గెమ్మెలి సీతన్నతో కలిసి హత్య చేయాలని నిర్ణయించుకున్నాడన్నారు. గంటల వ్యవధిలోనే బాలిక ఇంట్లోకి వెనుక నుంచి ప్రవేశించారని, ఆమె రక్షించుకునే ప్రయత్నం చేసినప్పటికీ ఛాతీపై రమేశ్ బలంగా తన్నడంతో కింద పడిపోయిందన్నారు. బాలికను చంపే ముందు రమేశ్, సీతన్న అత్యాచారం చేశారన్నారు. అనంతరం గొంతు నులిమి చంపి, దూలానికి చున్నీతో ఉరి వేసుకున్నట్టుగా సీన్ చిత్రీకరించి వెళ్లిపోయారన్నారు. పొలం నుంచి ఇంటికి వచ్చిన బాలిక తల్లిదండ్రులు...కుమార్తె ఉరి వేసుకుని ఉండడం చూసి కన్నీరుమున్నీరుగా విలపించి మరుసటిరోజు సమాధి చేశారన్నారు. అయితే బాలికను రమేశ్ చేయిపట్టుకుని పక్క ఇంట్లోకి తీసుకువెళ్లడాన్ని చూసిన పిల్లలు విషయాన్ని ఆమె తల్లిదండ్రులకు చెప్పారని, దీంతో వారు ఈ నెల ఐదో తేదీన జీకే వీధి పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. కేసు నమోదుచేసిన పోలీసులు ఆరో తేదీన వైద్యులు, రెవెన్యూ అధికారులతో గ్రామానికి వెళ్లి మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం చేయించగా అత్యాచారం జరిగిందని, హత్య చేశారని నిర్ధారణ జరిగిందన్నారు.దీంతో నిందితులు రమేశ్, సీతన్నలపై అత్యాచారం, హత్య, పోక్సో చట్టాల కింద కేసు నమోదు చేశామన్నారు. నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచామన్నారు. ఈ సమావేశంలో సీఐ అశోక్‌కుమార్, ఎస్ఐ అప్పలసూరి పాల్గొన్నారు.

బంగారు పతక విజేతకు 'సినర్జీ' ఎయిర్ రైఫిల్


పోర్టు చైర్మన్‌నుంచి ఎయిర్ రైఫిల్ అందుకుంటున్న దీప్తి

విశాఖపట్నం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ఎయిర్ రైఫిల్ పోటీలలో బంగారు పతకం సాధించి, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(శాయ్) శిక్షణకు ఎంపికైన పోర్టు ఉద్యోగిని దీప్తి గొన్నబత్తులకు సినర్జీ షిప్పింగ్ కంపెనీ ఎయిర్ రైఫిల్‌ను స్పాన్సర్ చేసింది. దీనిని పోర్టు ఛైర్మన్ అంగముత్తు చేతుల మీదుగా సినర్జీ సీఈఓ మిరియాల వేణుగోపాల్ బుధవారం అందజేశారు. దీప్తి పోర్టులో క్యాజువల్ వర్కర్‌గా పనిచేస్తోంది. జిల్లా, రాష్ట్ర స్థాయి అండర్ -19లో బంగారు పతకం అందుకుంది. జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు వీలుకు శిక్షణకు అర్హత సాధించింది. దీనికి ఖరీదైన ఎయిర్ రైఫిల్ అవసరం కావడంతో పోర్టు ట్రాఫిక్ మేనేజర్ రత్నశేఖర్ విజ్ఞప్తి మేరకు సినర్జీ సంస్థ దీనిని సమకూర్చింది.

కొనసాగుతున్న సమగ్రశిక్షా ఉద్యోగుల సమ్మె

కంచరపాలెం, జనవరి 10: అధికారుల బెదిరింపులకు భయపడేది లేదని సమగ్ర శిక్షా ఉద్యోగులు తేల్చి చెప్పారు. హక్కుల సాధనకు 22 రోజులుగా శాంతియుతంగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం బెదిరింపులకు గురిచేస్తోందని ఉద్యోగుల జేఏసీ జిల్లా నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా సమగ్ర శిక్షలో పలువురికి మంజూరు చేసిన షోకాజ్ నోటీసులకు సమాధానాలు రాసి, సమగ్ర శిక్ష అధికారులకు అందజేశారు. బెదిరింపులు, ఒత్తిళ్లకు తలొగ్గి సమ్మెను విరమించేదిలేదని తేల్చి చెప్పారు. ఉద్యోగ భద్రతపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ వచ్చేవరకు సమ్మె కొనసాగుతుందన్నారు.

సీఐఐ ఆధ్వర్యంలో 'బ్లూమ్ - టేక్ చార్జ్'

విశాఖపట్నం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) దక్షిణ ప్రాంత ఆరోగ్య సదస్సును గురువారం నిర్వహించింది. స్థానిక హోటల్‌లో 'బ్లూమ్ - టేక్ చార్జ్' పేరుతో ఏర్పాటు చేసిన ఈ సదస్సుకు సీపీ రవిశంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహిళలు ఆరోగ్యంగా కుటుంబమంతా బాగుంటుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఉమ, ఎం.లక్ష్మి, డాక్టర్ రమాదేవి, లాల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

12న జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సమావేశం

38 అంశాలతో సిద్ధమైన అజెండా

విశాఖపట్నం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సమావేశం ఈనెల 12న నిర్వహించనున్నట్టు జీవీఎంసీ కార్యదర్శి పి.నల్లనయ్య తెలిపారు. మేయర్ గొలగాని హరివెంకటకుమారి అధ్యక్షతన జరిగే సమావేశానికి 38 అంశాలతో అజెండా సిద్ధం చేసి, సభ్యులకు అందజేశామన్నారు. కాగా కొన్ని వివాదాస్పద పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపు ప్రతిపాదనలు టేబుల్ అజెండాగా ప్రవేశపెట్టనున్నారని కొందరు వైసీపీ కార్పొరేటర్లు ఆరోపిస్తున్నారు.

విహారంలో విషాదం

- » రోడ్డు రోలర్‌ను ఢీకొన్న బైక్ » ఇద్దరు డిగ్రీ విద్యార్థులు మృతి
- » అరకులోయ నుంచి పాడేరు వెళుతుండగా ప్రమాదం
- » మృతులిద్దరూ సాలూరు మండలం నడిమివలస వాసులు


రవితేజ, వాసు (ఫైల్ ఫొటోలు)

అరకులోయ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): మన్యంలో పర్యాటక ప్రదేశాలను తిలకించేందుకు వచ్చిన ఇద్దరు డిగ్రీ విద్యార్థులు బుధవారం సాయంత్రం అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగుడ మండలం కురిడి వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మృతులు పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు మండలం నడిమివలస గ్రామానికి చెందినవారిగా గుర్తించారు. పోలీసుల కథనం ప్రకారం...నడిమివలసకి చెందిన పీదరపు రవితేజ (20), మెలిక వాసు (20) విశాఖపట్నంలోని ఒక ప్రైవేటు కాలేజీలో డిగ్రీ చదువుతున్నారు. విహారయాత్రకని మరో నలుగురు తోటి విద్యార్థులతో కలిసి మూడు బైక్‌లపై బుధవారం అరకులోయ చేరుకున్నారు. ఇక్కడ సందర్శనీయ ప్రదేశాలను తిలకించి రాత్రికి పాడేరు చేరుకుని, అక్కడ బస చేసి గురువారం తెల్లవారుజామున వంజంగి హిల్స్‌కు వెళ్లాలని భావించారు. పగలంతా అరకులోయ చుట్టుపక్కల ప్రాంతాలను చూసి సాయంత్రం పాడేరు బయలు దేరారు. డుంబ్రిగుడ మండలం కురిడి వద్ద నిలిచివున్న రోడ్డు రోలర్‌ను రవితేజ, వాసు ప్రయాణిస్తున్న బైక్ బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో రవితేజ అక్కడికక్కడే మృతిచెందగా, వాసుకు తీవ్రగాయాలవడంతో అరకులోయ ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం అరకులోయ ఏరియా ఆస్పత్రి మార్చురీలో భద్రపరిచారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు రైతుబజార్లలో స్టాళ్ల కేటాయింపు

- » లాటరీ ద్వారా ఎంపిక చేయనున్న జేసీ

(విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి)

నగరంలోని పలు రైతు బజార్లలో ఖాళీగా ఉన్న స్టాళ్లను డ్రా తీయడం ద్వారా రైతులకు అప్పగించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. నగరంలో 13 రైతుబజార్లు ఉండగా చాలా మంది అనర్హులు రైతులుగా కార్డులు తీసుకున్నారు. దీంతో జేసీ విచారణ చేయించారు. 161 మందికి భూములే లేవని తెలిసి వారు కార్డులు రద్దు చేశారు. వారి స్థానంలో కొత్త వారికి అవకాశం కల్పించాలని నిర్ణయించారు. స్టాళ్లు 161, దరఖాస్తులు 786 రావడంతో లాటరీ ద్వారా స్టాళ్లు కేటాయించాలని నిర్ణయించారు. బజార్లలో సాయంత్రం కూరగాయల విక్రయాలు ప్రారంభించిన నేపథ్యంలో ఉదయం 161 మందికి, సాయంత్రం 161 మందికి.. మొత్తం 322 మంది కొత్తరైతులకు అవకాశం కల్పించాలని నిర్ణయించారు. దరఖాస్తుదారులంతా గురువారం సాయంత్రం నాలుగు గంటలకు జేసీ కార్యాలయానికి రావాలని, వారి సమక్షంలోనే లాటరీ తీసి స్టాళ్లు కేటాయిస్తామని జాయింట్ కలెక్టర్ కేఎస్ విశ్వనాథన్ ప్రకటించారు. దరఖాస్తుదారుల జాబితాను కూడా జిల్లా వెబ్‌సైట్‌లో ఉంచామన్నారు. స్టాళ్ల కేటాయింపుపై వైసీపీ నేతల నుంచి పెద్దఎత్తున ఒత్తిడి వచ్చినప్పటికీ జేసీ నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటున్నారు.

దీవెన కోసం తిప్పలు

... 5వ పేజీ తరువాయి

ఫీజులను ఇటీవల విడుదల చేసిన ప్రభుత్వం...వాటిని జమ చేయడంలో కూడా మరింత జాప్యం చేస్తుండడం పట్ల విద్యార్థులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. తమ సమస్యను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళ్లినా ప్రయోజనం లేకుండా పోతోందని విద్యార్థులు వాపోతున్నారు. గతంలో ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని నేరుగా కాలేజీ యాజమాన్యాలకు చెల్లించేది. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ విధానంలో మార్పులు చేసింది. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ పేర్లను జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెనగా మార్చింది. భాగంగా కాలేజీకి చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను, విద్యార్థికి చెల్లించే స్కాలర్‌షిప్ మొత్తాన్ని విద్యార్థి తల్లి అకౌంట్‌లో జమ చేస్తోంది. తల్లి అకౌంట్‌లో జమ అయిన ఫీజు మొత్తాన్ని తీసుకువెళ్లి కాలేజీలకు చెల్లించాల్సి ఉంటుంది. బటన్ నొక్కితే నేరుగా తల్లి ఖాతాలోకే ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ మొత్తాలు జమవుతున్నాయంటూ ఊదరగొడుతోంది. కానీ, వాస్తవ పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉంది. సీఎం బటన్ నొక్కినా లబ్ధిదారుల ఖాతాల్లో వెంటనే డబ్బులు జమ కావడం లేదు. అదేమీ పట్టించుకోకుండా కొన్ని కళాశాలల యాజమాన్యాలు తమకు ఫీజులు చెల్లించాలంటూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకువస్తున్నాయి. దీంతో గత్యంతరం లేక అప్పోసొప్పో చేసి కడుతున్నారు. గతంలో మాదిరిగా కళాశాలలకే ప్రభుత్వం ఫీజులు చెల్లిస్తే తమకు ఈ ఇబ్బంది ఉండదని తల్లిదండ్రులు వాపోతున్నారు.

అంగన్‌వాడీలకు నోటీసులు

... 5వ పేజీ తరువాయి

నిరాకరించినా గోడకు అంటిస్తున్నారు.

జిల్లావ్యాప్తంగా బుధవారం ఒక్కరోజే సుమారు 400 మందికి ఈ షోకాజ్ నోటీసులు జారీచేసినట్టు చెబుతున్నారు. గురువారం కూడా ఈ కార్యక్రమం కొనసాగించనున్నారు. ఈ షోకాజ్ నోటీసులు పీడీ పేరుతో జారీఅయ్యాయి. మూడు పేజీల నోటీసులో ప్రాజెక్టు, సిబ్బంది పేరుతోపాటు ప్రాంతం, కోడ్ వంటి వివరాలున్నాయి. ఉద్యోగ నిబంధన ఉల్లంఘన, తగిన క్రమశిక్షణ చర్యలు తీసుకునేందుకు సంజాయిషీ కోరడం...అంటూ షోకాజ్‌లో పేర్కొన్నారు. సిబ్బంది సమ్మెకు వెళ్లినప్పటి నుంచి ఇప్పటి వరకూ జరిగిన పరిణామాలు, సమ్మె వల్ల గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు కలుగుతున్న ఇబ్బందులతోపాటు అనేక అంశాలను ఇందులో పేర్కొన్నారు. మొత్తం 12 పాయింట్లతో ఈ నోటీసులను జారీచేశారు. గత నెల 12 నుంచి విధులకు దూరంగా ఉన్నారని, షోకాజ్‌లో పైన పేర్కొన్న పరిస్థితుల్లో సూచిక (2), (3), (4) ప్రకారం ప్రభుత్వం పొందుపరిచిన విధులను, బాధ్యతలను విస్మరించి నందుకు విధుల నుంచి ఎందుకు తొలగించకూడదో నోటీస్ అందిన పది రోజుల్లో వివరణ ఇవ్వాలంటూ పేర్కొన్నారు. తగిన సమయంలో వివరణ ఇవ్వకపోయినట్టయితే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామంటూ పేర్కొన్నారు. ఉద్యోగుల ఎంపిక కమిటీ ఆదేశాలు మేరకు షోకాజ్ జారీ చేసినట్టు పీడీ ఆ షోకాజ్‌లో వెల్లడించారు. వీఆర్‌వోలు, సచివాలయ సిబ్బంది ద్వారా ఈ నోటీసులు ఇస్తున్నారు.

తక్షణం విధుల్లో చేరండి

... 5వ పేజీ తరువాయి

లేకపోతే తొలగిస్తామని హెచ్చరించారు. అయినా ఉద్యోగులు పట్టించుకోకుండా బుధవారం యథావిధిగా ఆందోళన కొనసాగించారు.

నవంబరు నెల జీతం అందలేదు

సమగ్రశిక్షా ఉద్యోగులకు సుమారు ఏడాది నుంచి సమయానికి జీతం ఇవ్వడం లేదు. ఒక్కొక్కసారి రెండు, మూడు నెలలు పడుతోంది. ఈ నేపథ్యంలోనే ఉద్యోగులు ఆందోళన చేస్తున్నారు. దీంతో నవంబరు నెల జీతం బిల్లు పెట్టడానికి అధికారులు ముందుకురాలేదు. పండుగ సమయంలో జీతం ఇవ్వకపోవడం అన్యాయమని ఉద్యోగులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

కార్పొరేటర్లకు వైసీపీ బుజ్జగింపు

... 5వ పేజీ తరువాయి

కార్పొరేటర్లు సిట్టింగ్ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డికి టికెట్టు ఇవ్వాల్సిందేనని సుబ్బారెడ్డి ఎదుట పట్టుపట్టినట్టు సమాచారం. ఇక ఉత్తర నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్లు మాత్రం కేకే రాజు అభ్యర్థిత్వానికి సుముఖత వ్యక్తంచేస్తూ...వార్డుల్లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయింపు పెంచాలని సుబ్బారెడ్డిని కోరినట్టు తెలిసింది.

'రామరాజ్యం కాంగ్రెస్‌తోనే సాధ్యం'

డాబాగార్డెన్స్, జనవరి 10: మహాత్మాగాంధీజీ కలలుగన్న సెక్యులర్ రామరాజ్యం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని సామాజికవేత్త ప్రియాంక దండి అన్నారు. బుధవారం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మాణిక్యం ఠాగూర్ సమక్షంలో తాను కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు తనను పార్టీలోకి ఆహ్వానించారని తెలిపారు. తన సేవలను పూర్తిస్థాయిలో పార్టీ బలోపేతానికి అందిస్తానని తెలిపారు.

ఎర్నిమాంబ ఆలయ హుండీ లెక్కింపు

జ్ఞానాపురం: స్థానిక ఎర్నిమాంబ అమ్మవారి దేవస్థానంలో బుధవారం దుర్గాలమ్మ దేవాలయ ఈఓ శేఖర్ బాబు పర్యవేక్షణలో హుండీ లెక్కించారు. నవంబరు 23 నుంచి జనవరి10 వరకు 48 రోజులకుగాను రూ.15,02,020 లక్షల ఆదాయం వచ్చినట్టు ఆలయ ఈవో డి.వి.ఎస్.సురేష్ బాబా తెలిపారు.

దామన్‌జోడి, బైగూడ మధ్య కొత్త డబ్లింగ్ లైను పరిశీలన

విశాఖపట్నం, జనవరి 10: కోరాపుట్, సింగపూర్ డబ్లింగ్ లైను ప్రాజెక్టుకు సంబంధించి దామన్‌జోడి, బైగూడ స్టేషన్ల మధ్య 14.6 కి.మీ మేర కొత్తగా నిర్మించిన డబ్లింగ్ లైనును సౌత్ ఈస్టర్న్ రైల్వే సర్కిల్ సేఫ్టీ కమిషనర్ బ్రిజేష్‌కుమార్ మిశ్రా బుధవారం పరిశీలించారు. ఈ మార్గంలో ట్రాక్‌తోపాటు నిర్మించిన వంతెనలు, మలుపులు తనిఖీ చేశారు. అనంతరం నిర్వహించిన స్పీడ్ ట్రయిల్ రన్ విజయవంతం కావడంతో పూర్తిస్థాయి రాకపోకలకు అనుమతిచ్చారు. ఈ పర్యటనలో డీఆర్ఎం సౌరబ్‌ప్రసాద్‌తోపాటు చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వి.శ్రీనివాసరావు, చీఫ్ ఇంజనీర్ ధనుంజయ్‌రావు, చీఫ్ బ్రిడ్జి ఇంజనీర్ వీఎస్‌కే.రాజ్‌కుమార్‌లున్నారు.

వంద రోజుల్లో టీడీపీ ప్రభుత్వం రావడం తథ్యం

ఉక్కు ఉద్యమానికి అండగా ఉంటాం

టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు



ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులతో కలిసి అభివాదం చేస్తున్న గొట్టుముక్కల రఘురామరాజు

కూర్మన్నపాలెం, జనవరి 10: మరో వంద రోజుల్లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం రావడం తథ్యమని, అప్పుడు స్టీల్‌ప్లాంట్ ప్రభుత్వ రంగంలోనే కొనసాగేలేగా కృషిచేస్తామని టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు అన్నారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి నుంచి చిత్తూరు జిల్లా కుప్పం వరకు చేపట్టిన చంద్రన్న కార్మిక చైతన్య బస్సు యాత్ర బుధవారం కూర్మన్నపాలేనికి చేరింది. ఇక్కడ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ అధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షల శిబిరాన్ని ఆయన సందర్శించి కార్మికులకు సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా రఘురామరాజు మాట్లాడుతూ విశాఖ ఉక్కు తెలుగోడి హక్కు అని ప్రతి సభలో గొంతెత్తి ప్రజలకు చెబుతున్నామని, ఉక్కు ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చేందుకు ప్రజలను చైతన్యపరుస్తున్నామన్నారు. ఉక్కు కార్మికులు సుమారు మూడన్నరేళ్లుగా ఆందోళనలు చేస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం దారుణమన్నారు. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం అన్ని పార్టీలు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఓ ఎంపీ ఉక్కు కార్మికులకు వాగ్దానాలు చేసి, ఢిల్లీ వెళ్లి నోరెత్తకుండా గమ్మున ఉంటారని విమర్శించారు. ఒకపక్క అంగన్‌వాడీలు, మరోపక్క పారిశుధ్య కాంట్రాక్టు కార్మికులు, నీటి సరఫరా విభాగం సిబ్బంది తమ సమస్యలను పరిష్కరించాలని రోడ్డెక్కి పోరాడుతున్నా రాష్ట్ర ప్రభుత్వం ఏమీ పట్టనట్టు వ్యవహరించడం శోచనీయమన్నారు. ఉక్కు ఉద్యమానికి టీఎన్‌టీయూసీ సంపూర్ణ సహకారాన్ని అందిస్తుందని రఘురామరాజు పేర్కొన్నారు. కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోగంటి లెనిన్‌బాబు, నాయకులు విల్లా రామ్మోహన్‌కుమార్, నమ్మి సింహాద్రి, టి.కనకరాజు, డి.ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, అయోధ్యరామ్, కేఎస్ఎన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

గాజువాక చేరుకున్న కార్మిక చైతన్యయాత్ర

గాజువాక: టెక్కలి నుంచి కుప్పం వరకు చంద్రన్న కార్మిక చైతన్య యాత్ర బుధవారం గాజువాకకు చేరుకుంది. టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోగంటి లెనిన్‌బాబు, నాయకులు ఈ యాత్రకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. స్టీల్ ప్లాంట్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వంద్వ వైఖరిని అవలంభిస్తుందన్నారు. ఉక్కు పరిరక్షణే టీడీపీ ప్రధాన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నమ్మి సింహాద్రి, అడుసుమల్లి దీప్తి, నరేంద్రకుమార్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే ఆటో కార్మికులకు సంక్షేమం

అగనంపూడి: టీడీపీ ప్రభుత్వం వస్తేనే ఆటో కార్మికులకు సంక్షేమం సాధ్యమవుతుందని టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు అన్నారు. అగనంపూడి వద్ద బస్సు యాత్రను కాసేపు ఆపి ఆటో కార్మికులతో ఆయన మాట్లాడారు. ఆటో కార్మికులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఆయనకు వివరించగా, టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకుటు కర్రి దశేంద్ర, బొబ్బరి సూర్య, జి.అప్పారావు, బి.సత్యనారాయణ, ఎస్.సింహాచలం, కనకభవానీ, ముచ్చు రాజు, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సంక్షేమంపై వామపక్షాలు దృష్టి సారించాలి

ఇంటక్ స్టీల్‌ప్లాంట్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్

ఉక్కుటౌన్‌షిప్, జనవరి 10: కార్మికుల విషయంలో వామపక్షాలు నిందలు మాని వారి సంక్షేమంపై దృష్టి సారించాలని ఇంటక్ ప్లాంట్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. ప్లాంట్‌లో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటక్ హయంలో కార్మిక సంక్షేమానికి, వారి ఆర్థిక ప్రయోజనాల కల్పనకు చేసిన కృషిని ఇప్పటికీ కార్మిక వర్గం గుర్తించుకుందన్నారు. వామపక్షాలు అధికారంలోకి వచ్చాక ఏ ఒక్క సంక్షేమ పథకం తీసుకురాకపోగా, ఉన్నవాటిని యాజమాన్యం తీసేస్తున్నా అడిగే నాథులే కరవయ్యాడని విమర్శించారు. సంక్షేమం విషయంలో కార్మికులకు అన్యాయం జరుగుతుందని, ముఖ్యంగా యువ కార్మికులు, నిర్వాసితులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు.

అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు ఐక్య పోరాటాలు చేస్తున్న ప్పటికీ కొంతమంది వీటిని విచ్ఛిన్నం చేసేందుకు కుట్ర చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో నాయకులు కారు రమణ, బీఎంకే నాయక్, బీఎస్ రాజు, ఆకుల నూకరాజు, రాథోడ్, గొందేశి ప్రభాకరరెడ్డి, డి.మోహన్, గోపిశెట్టి వెంకటరావు, గంగవరం గోపీ, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి రాజశేఖర్



ముగ్గులను తిలకిస్తున్న 'కరణంరెడ్డి', తదితరులు

'కేఎన్ఆర్' ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

గాజువాక, జనవరి 10: సంక్రాంతి పండగను పురస్కరించుకుని కేఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం గాజువాకలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ప్రారంభించిన బీజేపీ గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ సంక్రాంతి వేడుకలను మరింత ఆనందంగా జరుపుకోవాలనే సంకల్పంతో ముగ్గుల పోటీలు నిర్వహించామన్నారు. అలాగే భోగిమంటలు వేశారు. ముగ్గుల పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన ధనలత, ఉమాజ్యోతి, లలితలకు రూ.ఐదు వేలు, రూ.మూడు వేలు, రూ.రెండు వేల చొప్పున అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు లక్కరాజు సొంబాబు, జి.శంకరరావు, బాటా శ్రీనివాస్, నాగేశ్వరరావు, రోహిణి, తదితరులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ ఉండని ప్రాంతాలివే..

అక్కిరెడ్డిపాలెం, జనవరి 10: షీలానగర్ సబ్‌స్టేషన్ 33/11కేవీ ఫీడర్ పరిధిలో ఈ నెల 12న మరమ్మతు పనులు చేపడుతున్నందున పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు జోన్-2 ఈఈ టీకే నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా శుక్రవారం ఉదయం పది నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు షీలానగర్, గవరజగ్గయ్యపాలెం, వెంకటేశ్వరకాలనీ, హరిజనజగ్గయ్యపాలెం, పోర్టు రోడ్డు ఏరియా, కిమ్స్ ఐకాన్ ఆస్పత్రి ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

రహదారి నిర్మాణ పనులు పరిశీలన

అక్కిరెడ్డిపాలెం. జనవరి 10: జాతీయ రహదారి నుంచి నాతయ్యపాలెం బంగారమ్మ ఆలయం వరకు రూ.35 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న రహదారి నిర్మాణ పనులను బుధవారం కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి పరిశీలించారు. రోడ్డు నిర్మాణ ప్రదేశాన్ని, పనుల నాణ్యతను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నాతయ్యపాలెం, పరిసర ప్రాంతాల ప్రజలకు ఉపయోగపడేలా ఈ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో త్వరితంగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను, కాంట్రాక్టరును కోరారు. ఆయన వెంట స్థానిక నాయకులు గోపిశెట్టి గోపి, అక్కిరెడ్డి శ్రీను, బి.శ్రీను, తదితరులు ఉన్నారు.

పాలన సాగించడంలో వైసీపీ విఫలం

» పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు



టీడీపీ,జనసేన ఉమ్మడి మేనిఫెస్టోను వివరిస్తున్న ఎమ్మెల్యే గణబాబు

మల్కాపురం, జనవరి 10: రాష్ట్రంలో పరిపాలన సాగించడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందనిపశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు విమర్శించారు. గ్రేటర్ 60వ వార్డు ఇందిరాకాలనీ-2లో బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడారు. ఈ రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తూ ప్రజలను వైసీపీ ప్రభుత్వం అనేక ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు భరోసా కలుగుతుందన్నారు. ఈసందర్భంగా సూపర్ సిక్స్ పథకాలు, టీడీపీ, జనసేన ఉమ్మడి మేనిఫెస్టో బాండ్లను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో 60వ వార్డు టీడీపీ అధ్యక్షుడు మాతా శ్రీను, నాయకులు కుమార్, కోలాటి శంకర్, దేవేందర్, బుద్ధ త్రినాధ్, కనక అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

జిందాల్‌లో ఎంవోయూను రద్దు చేసుకోవాలి

సీఐటీయూ గౌరవాధ్యక్షుడు జె.అయోధ్యరాం



ధర్నా కార్యక్రమంలో మాట్లాడుతున్న అయోధ్యరాం

ఉక్కుటౌన్‌షిప్, జనవరి 10: ఉక్కు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై యాజమాన్యం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తుందని సీఐటీయూ గౌరవాధ్యక్షుడు జె.అయోధ్యరాం మండిపడ్డారు. కార్మిక సమస్యల పరిష్కారంతో పాటు జిందాల్‌తో చేసుకున్న ఎంవోయూను రద్దు చేసుకోవాలని డిమాండ్ చేస్తూ ప్లాంట్ పరిపాలన భవనం వద్ద బుధవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేరు చెప్పి ఉక్కు యాజమాన్యం తమకు పోటీదారుడైన జిందాల్‌తో ఎంవోయూ చేసుకోవడం దుర్మార్గమన్నారు. ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి మాట్లాడుతూ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడుతుంటే, వాటిని నిర్వీర్యం చేసేలా వ్యవహరించడం భావ్యం కాదన్నారు. కార్యక్రమంలో నాయకులు వైటీ దాసు, శ్రీనివాసరాజు, అప్పారావు, గంగాధర్, రాజు, వి.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీలను దగా చేసిన వైసీపీ ప్రభుత్వం

టీడీపీ 'గాజువాక' సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్

గాజువాక, జనవరి 10: వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలను ఇబ్బందులకు గురి చేస్తుందని టీడీపీ గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అన్నారు. గాజువాకలోని పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలను దగా చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందని విమర్శించారు. వైసీపీ దాడుల వల్ల ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని, దీంతో ఇక్కడ ఉండలేక వేరే రాష్ట్రాలకు తరలిపోతున్నారన్నారు. ఈ సమావేశంలో నాయకులు కత్తి తిలక్, పులి వెంకటరమణారెడ్డి, పెంటయ్య, మణికుమార్, కన్నారావు, రమణ, తదితరులు పాల్గొన్నారు.

అప్పికొండ సముద్ర తీరంలో అస్థిపంజరం

కూర్మన్నపాలెం,జనవరి 10: అప్పికొండ సముద్ర తీరానికి బుధవారం ఓ అస్థిపంజరం కొట్టుకువచ్చింది. దీనిని గుర్తించిన పలువురు పర్యాటకులు భయాందోళనకు గురై దువ్వాడ పోలీసులకు సమాచారం అందించారు. సీఐ శ్రీనివాసరావు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని అస్థిపంజరాన్ని పరిశీలించి, వైద్య పరీక్షల నిమిత్తం పంపారు. వైద్య పరీక్షల్లో ఈ అస్థిపంజరం మహిళదో, పురుషుడితో తేలుతుందన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

త్రిశక్తి ఆలయంలో పాము పట్టివేత

ఉక్కుటౌన్‌షిప్, జనవరి 10: స్టీల్‌ప్లాంట్ త్రిశక్తి ఆలయంలో విషపూరితమైన రక్తపింజర పామును స్నేక్‌క్యాచర్ కిరణ్ ఎంతో చాకచక్యంగా పట్టుకున్నాడు. ఆలయ ఆవరణలో బుధవారం పాము కనిపించడంతో అక్కడున్న భక్తులు వెంటనే స్నేక్ క్యాచర్ కిరణ్‌కు సమాచారం అందించారు. ఆయన ఆలయానికి చేరుకుని పామును పట్టుకోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

'ప్రజలతో జనసైనికులు మమేకం కావాలి'

శ్రీనగర్, జనవరి 10: ఎన్నికల సమయం సమీపిస్తున్నందున జనసైనికులంతా విధిగా ప్రజల మధ్యే ఉండాలని ఆ పార్టీ పీఏసీ సభ్యుడు కోన తాతారావు అన్నారు. శ్రీనగర్‌లోని జనసేన కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ అధ్యక్షులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందని, అందువల్ల టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రజల పక్షాన పోరాటాలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు కరణం కనకారావు, లంకల మురళీదేవి, కాద శ్రీను, సిరసపల్లి కనకరాజు, శ్రీకాంత్, గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

చరిత్ర పుటల్లోకి 'పుష్కరిణి సత్రం'



యంత్రాలతో కూల్చివేస్తున్న సత్రం

సింహాచలం, జనవరి 10: వరాహలక్ష్మీనృసింహస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు నాలుగున్నర దశాబ్దాల పాటు వసతి అందించిన పుష్కరిణి సత్రం ఇకపై చరిత్ర పుటల్లో మాత్రమే కనిపించనుంది. 1976 డిసెంబరు 8న అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు చేతుల మీదుగా ఈ సత్రాన్ని ప్రారంభించారు. 30 గదులతో ఉన్న సత్రం తొలుత ఒక గది రూ. 50 లకు, తరు వాత రూ.100 లకు చొప్పున అద్దెకు ఇచ్చేవారు. వేలాది మంది భక్తులు రాత్రి వేళ ఇక్కడ బస చేసేవారు. 47 ఏళ్ల భక్తులకు సేవలందించిన సత్రం తాజాగా కూల్చివేత బారినపడింది. కేంద్ర పర్యాటక శాఖ అభివృద్ధి పనుల్లో భాగంగా బుధవారం సత్రాన్ని తొలగించింది. ఇక్కడ ప్రసాద్ పథకం కింద అధునాతన సౌకర్యాలతో నూతన భవనాలు నిర్మించనున్నారు. రెండు బ్లాకులుగా ఉన్న సత్రం మధ్యలోని పుష్కరిణిలో ఏటా వసంతోత్సవం జరుగుతుంది. ఈ కారణంగా మండపాన్ని మాత్రం యథావిధిగా వదిలిపెట్టి, మిగతా ప్రాంతాన్ని కూల్చివేశారు.

అప్పన్న సన్నిధిలో సంక్రాంతి సంబరాలకు విస్తృత ఏర్పాట్లు

సింహాచలం, జనవరి 10: సింహాచలం దేవస్థానంలో సంక్రాంతి సంబరాలకు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. మాడవీధులను రంగవల్లులతో శోభాయమానంగా తీర్చిదిద్దడంతో పాటు పల్లె వాతావరణం ఉట్టిపడేలా పూరిగుడెసెలు నిర్మిస్తున్నారు. అలాగే భోగి మంట వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. భోగి రోజున సాయంత్రం 4 నుంచి 6 గంటల మధ్య అప్పన్న ఆలయంలో గోదారంగనాథుల కల్యాణం జరగనుంది. ఆ రోజు ఉదయం జరగాల్సిన స్వామివారి నిత్య కల్యాణం కూడా సాయంత్రం చేయనున్నారు. 15వ తేదీన మకర సంక్రాంతి పండగను పురస్కరించుకుని ఉత్తరాయన పుణ్యకాలం ప్రత్యేక పూజలు జరగనుండడంతో ఉదయం 8 నుంచి 9 గంటల మధ్య భక్తులకు దర్శనాలు లభించవు. కనుమ రోజున

దర్శన వేళల్లో స్వల్ప మార్పులు

సాయంత్రం కొండ దిగువన స్వామివారి ఉద్యానవనంలో గజేంద్రమోక్షోత్సవం జరగనుంది. ఆ రోజు సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే దర్శనాలు లభిస్తాయి. 6 తరువాత నుంచి మరుసటి రోజు ఉదయం ప్రభాత ఆరాధనల తరువాత యథావిధిగా భక్తులకు దర్శనాలు కల్పిస్తారు. ఆలయంలో పలు వార్షికోత్సవాలు జరగాల్సి ఉండడంతో ఈనెల 11 నుంచి 17 వరకు ఆర్జిత సేవలు రద్దు చేస్తున్నామని, సాయంత్రం 7 గంటల వరకు మాత్రమే దర్శనాలు లభిస్తాయని ఈఓ చెప్పారు. అలాగే ధనుర్మాసోత్సవాల్లో భాగంగా 12న కూడారై ఉత్సవం పురస్కరించుకుని ఉదయం 8.30 నుంచి 9. 30 గంటల వరకు దర్శనాలు నిలిపివేస్తామని చెప్పారు.

రాష్ట్రస్థాయిలో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులకు అభినందిస్తున్న కళాశాల డైరెక్టర్

గోపాలపట్నం, జనవరి 10: అనంతపురంలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్‌లో స్థానిక నరవ గ్రామంలోని బెహరా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వివిధ క్రీడల్లో ఐదు బంగారు పతకాలను సాధించారు. త్వరలో బెంగళూరులో జరగనున్న జాతీయ స్థాయి క్రీడలకు వీరు ఎంపికైనట్టు కళాశాల డైరెక్టర్ డాక్టర్ బెహరా విజయచైతన్య తెలిపారు. విజయం సాధించిన విద్యార్థులను ఆయన అభినందనలు తెలిపారు.

భూ యాజమాన్య హక్కుల చట్టం రద్దు చేయాల్సిందే

» న్యాయవాదుల భారీ ర్యాలీ, కలెక్టరేట్ ఎదుట ధర్నా



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న న్యాయవాదులు

విశాఖపట్నం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం జీఓ 512 ద్వారా అమలులోకి తీసుకువచ్చిన భూ యాజమాన్య హక్కుల చట్టాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ విశాఖపట్నం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు గురువారం ర్యాలీ నిర్వహించారు. ఆ తరువాత కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసిమేషన్ ప్రధాన కార్యదర్శి పైలా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ జీవో ప్రజల ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తున్నదని, స్థిరాస్తులకు రక్షణ ఉండదని, తక్షణమే దీనిని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆస్తులను రక్షించాల్సిన ప్రభుత్వమే ఇలాంటి చట్టాలను తేవడం ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యగా అభివర్ణించారు. స్వయం ప్రతిపత్తి కలిగిన న్యాయవ్యవస్థను నిమిత్తమాత్రం చేసి, అనుభవం, న్యాయ పరిజ్ఞానం లేని వారికి అధికారమిచ్చి ప్రజల జీవితాలతో ఆటలాడుతున్నారన్నారు. ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ నెల రోజులుగా న్యాయవాదులంతా నిరసన తెలుపుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఈ చట్టం వల్ల రైతులు, బడుగు, బలహీన వర్గాల భూములు కార్పొరేట్లు, కబ్జాదారుల చేతుల్లోకి వెళ్లిపోతాయని, న్యాయపోరాటం కూడా చేయలేని స్థితిని తీసుకువస్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో గత ఏడాది అక్టోబరులో దీనిని తీసుకువచ్చినా అమలులో లేదని రెవెన్యూ మంత్రి అబద్ధాలు చెబుతున్నారని ఆరోపించారు. ధర్నా అనంతరం న్యాయవాదులంతా కలెక్టరేట్‌లోకి చొచ్చుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట జరిగింది. అనంతరం జేసీ విశ్వనాథన్‌కు వినతిపత్రం సమర్పించారు. అంతకు ముందు జిల్లా కోర్టు అవుట్ గేటు వద్ద ఆందోళన చేపట్టారు. కాసేపు రహదారిపై రాకపోకలు నిలిపివేశారు. అక్కడి నుంచి జగదాంబ సెంటర్, కేజీహెచ్ మీదుగా భారీ ర్యాలీతో కలెక్టరేట్‌కి వెళ్లి అక్కడ ధర్నా చేశారు. బార్ అసోసియేషన్ ప్రతినిధులు, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

మల్కాపురంలో సమస్యలపై వినతి



కార్పొరేటర్ కొణతాల సుధకు వినతిపత్రం అందిస్తున్న గ్రామపెద్దలు

మల్కాపురం, జనవరి 10: మల్కాపురంలో నెలకొన్న సమస్యలపై గ్రామ పెద్దలు బుధవారం కార్పొరేటర్ కొణతాల సుధకు వినతిపత్రం సమర్పించారు. బజారు స్థలాన్ని హెచ్‌పీసీఎల్ సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి చేయాలని కోరారు. గతంలో కార్పొరేషన్ నిధులతో మెయిన్‌రోడ్డుకు అనుకొని ఉన్న గ్రామకంఠంలో ఉన్న స్థలంలో జీవీఎంసీ కల్యాణమండపం, ప్రకాశనగర్ ఏడుగుళ్లజంక్షన్‌లో దుకాణాలు నిర్మించారన్నారు. దీంతో ఇవి రెండూ జీవీఎంసీ పరిధిలోకి వెళ్లిపోవడంతో గ్రామాభివృద్ధికి నష్టం జరిగిందని పెద్దలు పేర్కొన్నారు. ఇప్పుడు తాజాగా మార్కెట్ అభివృద్ధికి జీవీఎంసీ నిధులు వెచ్చిస్తోందని, దీంతో భవిష్యత్తులో మార్కెట్‌ను వదులుకోవాల్సివస్తోందని గ్రామపెద్దలు ఆందోళన వ్యక్తంచేశారు. ఈనేపథ్యంలో హెచ్‌పీసీఎల్ సామాజిక సేవ కార్యక్రమాల నిధుల నుంచి అభివృద్ధి చేయాలన్నారు. మల్కాపురం గ్రామసంక్షేమసంఘం గౌరవాధ్యక్షులు భోగవిల్లి నాగభూషణం, అధ్యక్షులు సత్యాల మహేష్, ప్రధాన కార్యదర్శి ఉరుకూటి బాబూరావు, కోశాధికారి పట్నాలపెంటరావు పాల్గొన్నారు.

'గంటా'ను కలిసిన దాడి రత్నాకర్

విశాఖపట్నం, జనవరి 10: మాజీమంత్రి గంటా శ్రీనివాసరావును మాజీ మంత్రి దాడి వీరభద్రరావు కుమారుడు రత్నాకర్ మర్యాదపూర్వకంగా బుధవారం కలిశారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు సమక్షంలో ఇటీవల ఆ పార్టీలో చేరిన తరువాత తొలిసారిగా గంటాను ఆయన కలిశారు. ఈ సందర్భంగా ఇద్దరూ ప్రస్తుత రాజకీయ పరిణామాలపై చర్చించారు.

విహారయాత్రలు విజ్ఞానానికి దోహదం

మల్కాపురం, జనవరి 10: క్షేత్రస్థాయి పరిజ్ఞానానికి విహారయాత్రలు ఎంతో దోహదపడతాయని ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇపీఎస్ భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో ద్వితీయసంవత్సరం సీఈసీ, ఎంసీఈవి ద్యార్థినుల విహార యాత్రలనుద్దేశించి మాట్లాడారు. విద్యలో భాగంగా ఇటువంటియాత్రను ప్రతి కళాశాలలో ఏర్పాటుచేయాలన్నారు. అనంతరం అధ్యాపకులు బీపీరాజు, అబీదాబేగం, వై.అనసూయదేవీ నేతృత్వంలో విద్యార్థినులు మధురువాడ, శి ల్పారామం, కైలాసగిరి, భీమునిపట్నం, ఉడాపార్కు, విశాఖ మ్యూజియం లనుసందర్శించారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జానీస్ అభినందించారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులకు జ్ఞాపికలతో సత్కరించారు.

శారదా పీఠాధిపతికి అయోధ్యకు ఆహ్వానం



శారదా పీఠాధిపతికి ఆహ్వాన పత్రాలిస్తున్న ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు

పెందుర్తి, జనవరి 10: అయోధ్య రామజన్మ భూమిలో ప్రాణప్రతిష్ఠ విశిష్ట ఉత్సవానికి విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతికి ఆహ్వానం లభించింది.బుధవారం చినముషిడివాడలోని శారదాపీఠాన్ని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ ప్రతినిధులు సందర్శించారు. ఈసందర్భంగా పీఠాధిపతి స్వామీజీ ఆశీస్సులు తీసుకున్నారు. రామజన్మ భూమి సేవా ట్రస్ట్ అందజేసిన అయోధ్య ఆహ్వానికి పీఠాధిపతి,ఉత్తర పీఠాధిపతి స్వాత్మానందేంద్రలకు అందజేశారు.

వేపగుంట: వేపగుంట రామాలయంలో రామమజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్, విశ్వహిందూ పరిషత్, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అయోధ్య రాముని అక్షింతలు, కరపత్రాలు బుధవారం పంపిణీ చేశారు. అర్చకులు శేషాద్రిశర్మ, దివాకర్, నానాజీ, శ్రీను తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

30వ రోజుకు చేరిన అంగన్‌వాడీల ఆందోళన



30 అక్షరమాలలో కూర్చుని నిరసన వ్యక్తంచేస్తున్న అంగన్‌వాడీలు

పెందుర్తి, జనవరి 10: తమ సమస్యలపై అంగన్‌వాడీలు అలుపెరగకుండా చేస్తున్న పోరాటానికి ముప్పైరోజులు పూర్తయ్యాయి. ఈసందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న శిబిరం వద్దకు బుధవారం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో పెందుర్తి, గాజువాక, పెదగంట్యాడ మండలాలకు చెందిన అంగన్‌వాడీలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అంగన్‌వాడీలు 30 అక్షరమాల ఆకృతిలో కూర్చుని వినూత్నంగా నిరసన వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి జగన్ మొండివైఖరిని వీడనాడాలంటూ నినాదాలు చేశారు. అలాగే సమీపంలో ఉన్న మండల పరిషత్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షలో తొమ్మిదిమంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.దేవి, ఎఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.అనిత, జిల్లా అధ్యక్షురాలు బృంద, అంగన్‌వాడీ మండల శాఖ ప్రతినిధులు దేవి.లక్ష్మి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



యారాడ బీచ్ వద్ద సమావేశమైన షిప్‌యార్డు పూర్వవిద్యార్థులు

మల్కాపురం, జనవరి 10: షిప్‌యార్డు పాఠశాలలో 1994 -1995 సంవత్సరంలో పదోతరగతి చదువుకున్న విద్యార్థులు యారాడ బీచ్ వద్ద బుధవారం వన భోజనాలు ఏర్పాటుచేశారు. ఈసందర్భంగాఒకరినొకరు కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. చదువుకునే రోజుల్లో జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఏటా ఇదే తరహాలో కలవాలని నిర్ణయించారు.

సీఎండీఎల్‌తో షిప్‌యార్డు వ్యాపార భాగస్వామం



సీఎండీఎల్ ప్రతినిధులతో కరచాలనం చేస్తున్న షిప్‌యార్డు సీఎండీ హేమంత్ ఖత్రీ

మల్కాపురం, జనవరి 10: విశాఖ హిందుస్థాన్ షిప్‌యార్డులో బుధవారం వ్యాపార భాగస్వాములతో కలవండి..పలకరించండి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వందమందికి పైగా సీఎండీఎల్ ప్రతినిధులుషిప్‌యార్డు సీఎండీ హేమంత్ ఖత్రీని కలిసి వ్యాపార లావాదేవీలపై చర్చించారు. ఈసందర్భంగా సీఎండీ ఖత్రీ మాట్లాడుతూ ఇటువంటి పరిచయాలు వ్యాపార అభివృద్ధికి దోహదపడతాయన్నారు. షిప్‌యార్డుకు అంతర్జాతీయంగా వ్యాపారంలో మంచిపేరు ఉందన్నారు. దీనిని నిలుపుకునేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో షిప్‌యార్డు అధికారులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ర్యాలీ

పెందుర్తిరూరల్, జనవరి 10: ఆదిత్య డిగ్రీ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో విలేజ్ డ్రాపవుట్స్, ఎయిడ్స్ అవగాహన ర్యాలీ బుధవారం లక్ష్మీపురంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను కళాశాల చైర్మన్ డాక్టర్ ఎన్.శేషారెడ్డి , ప్రిన్సిపాల్ అభినందించారు.

సినిమా గైడ్

- **డెవిల్ :** జగదాంబ, వెంకటేశ్వర, కామేశ్వరి, శ్రీకన్య, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), శ్రీనరసింహ (గోపాలపట్నం), కన్య-1 (గాజువాక), దుర్గ (మధురవాడ), తాతా (తగరపువలస)
- **బబుల్ గమ్ :** శరత్, రమాదేవి, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), లక్ష్మీకాంత్ (గాజువాక), నటరాజ్-2 (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)
- **సలార్ :** మెలోడి, సంగం, శారద, శ్రీవెంకటేశ్వర, శ్రీరామ, కిన్నెర, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి), లిఖిత(శ్రీహరిపురం), అరుణ (పెదగంట్యాడ), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), శ్రీకన్య కాంప్లెక్స్ (గాజువాక), శ్రీరాములమ్మ (తగరపువలస)
- **పిండం :** మోహిని (గాజువాక)
- **ఆక్వామెన్ :** సుకన్య(గోపాలపట్నం), లక్ష్మీకాంత్ (గాజువాక)
- **హాయ్ నాన్న :** మౌర్య (గోపాలపట్నం), శ్రీకన్య కాంప్లెక్స్ (గాజువాక), గణేష్ (తగరపువలస),

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 25,టమాటా 20, వంకాయలు (తెలుపు) 28, వంకాయలు (నలుపు) 28, బెండకాయలు 54, పచ్చిమిర్చి 38, కాకరకాయలు 52, బీరకాయలు 54, ఆనపకాయలు 22, కాలీఫ్లవర్ 26, క్యాబేజ్ 17, క్యారెట్ 37, దొండకాయలు 30, బంగాళదుంపలు 19, అరటికాయ (పె)7, మునక్కాడలు (కిలో) 76, అల్లం (పాతది) 115, బరబాటి 44, ముల్లంగి 22, నిమ్మకాయలు (కిలో) 60, గోరుచిక్కుడు 42, దోసకాయలు 34, వెల్లుల్లి (పెద్దవి) 240, కొబ్బరికాయ (పెద్దది) 24, బీన్స్ (పెన్సిల్) 34 , ఆగాకర 84, పొటల్స్ 62, కీరదోస 24, క్యాప్సికమ్ 48, పొట్లకాయ (పెద్దది) 26, చేమదుంపలు 50, చిలగడదుంపలు 30, కంద 56, దేముడు చిక్కుడు 44, కొండఉసిరి 60, కరివేపాకు (కిలో) 50, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 120, బూడిదగుమ్మడికాయ 26, కర్రపెండలం 26, మామిడిఅల్లం 60, బొప్పాయి 30, జామకాయలు (కిలో) 55.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	625
విజయనగరం	629
శ్రీకాకుళం	629

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	70
ఫారం ధర	--	90
విత్ స్కిన్	--	150
స్కిన్‌లెస్	--	160

టీడీపీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

టీడీపీ ఉత్తర నియోజకవర్గ ఇన్‌చార్జి చిక్కాల విజయ్‌బాబు

అక్కయ్యపాలెం, జనవరి 10: విశాఖ ఉత్తర నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు దేవరాపల్లిలో జరిగిన వన సమారాధన కార్యక్రమానికి బుధవారం తరలి వెళ్లారు. అక్కడ ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉత్తర నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి చిక్కాల విజయ్‌బాబు మాట్లాడుతూ, రానున్న ఎన్నికల్లో పార్టీ బలోపేతం చేసి అధికారం చేపట్టేలా ప్రతి ఒక్కరూ కృషి చే యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈతలపాక సుజాత, కుట్టా కార్తీక్, సనపల వరప్రసాద్, అకిరెడ్డి జగదీష్, కొయిలాడ వెంకటేష్, వాసుపల్లి రాజు, పొలమరశెట్టి శ్రీనివాసరావు, గొలగాని సౌజన్య బొడ్డేటి మోహన్, భరణికానరాజు తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ జోసెఫ్‌లో విశ్వహిందీ దినోత్సవం

జ్ఞానాపురం, జనవరి 10: స్థానిక సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో బుధవారం విశ్వ హిందీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల హిందీ ఆచార్య డాక్టర్ పీకే జయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి తమిళనాడు కేంద్రీయ విశ్వవిద్యాలయం హిందీ ఆచార్య ఎస్.వి.ఎస్.ఎస్. నారాయణరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.అనంతరం ప్రతిభ 17వ సంచికను ప్రిన్సిపాల్ సిస్టర్ షైజీ, ముఖ్య అతిథి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు నిర్వహించిన వ్యాసరచన, కవిత, కథా రచన పోటీల్లో గెలుపొందిన వారికి జ్ఞాపికలు, సర్టిఫికెట్లు అందజేశారు.అధ్యాపకులు ఎస్.దీప్తి, అనుసువా, చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

జాతీయ క్రాస్ కంట్రీ టోర్నీకి విశాఖ అథ్లెట్లు

విశాఖపట్నం (స్పోర్ట్సు), జనవరి 10: బీహార్ రాష్ట్రంలోని గయలో ఈనెల 16 నుంచి జరిగే 58వ జాతీయ క్రాస్ కంట్రీ చాంపియన్‌షిప్ మీట్‌లో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ జట్టుకు విశాఖకు చెందిన 14 మంది అథ్లెట్లు ప్రాతినిధ్యం వహిస్తున్నట్టు విశాఖ అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.నారాయణరావు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులను సంఘం అధ్యక్షు డు డి.నాగేశ్వరరావు, ఇతర ప్రతినిధులు అభినందించారు.

క్యాన్సర్ పరీక్షల వైద్య శిబిరం

అక్కయ్యపాలెం, జనవరి 10 : దాన్‌ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ క్యాన్సర్ ఆస్పత్రి సహకారంతో గ్రేటర్ 44వ వార్డు ముస్లిం తాటిచెట్లపాలెంలోని సామాజిక భవనంలో మహిళలకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల వైద్యశిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ ఫ్లోర్‌లీడర్ బాణాల శ్రీనివాసరావు హాజరై ఈ శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ హెల్త్ కో ఆర్డినేటర్ కె. మురళీకృష్ణ, ఆస్పత్రి వైద్యుడు హరికృష్ణ, ఫెడరేషన్ కో ఆర్డినేటర్, కె.వసంత, సబిదా, మాధవి, గోపి పాల్గొన్నారు.

వెలమ సంఘానికి స్థలం కేటాయించాలి

సీతమ్మధార, జనవరి 10: ప్రభుత్వం విశాఖపట్నం వెలమ సం క్షేమ సంఘ కమ్యూనిటీ భవనానికి స్థలం కేటాయించేలా ప్రజా ప్రతినిధులంతా కృషి చేయాలని వెలమ సంక్షేమ సంఘం స్థల సేకరణ కమిటీ (సెంట్రల్ ఆర్గనైజేషన్) ప్రతినిధులు కోరారు. సీతమ్మధారలోని వెలమ భవనంలో వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చుక్కా చినబాబు ఆధ్వర్యంలో స్థల సేకరణ కమిటీ సభ్యులు తైనాల విజయ్‌కుమార్, చొక్కాకుల వెంకటరావు, యర్ర సన్యాసినాయుడు, అల్లు శంకరరావు, బండారు రామకృష్ణ, మిడతాన బాపునాయుడు చర్చించారు.

వివేకానందుని బోధనలు ఆచరణీయం

కంచరపాలెం, జనవరి 10 : స్వామి వివేకానంద బోధనలు యువతకు అనుసరణీయమని రామకృష్ణా మిషన్ స్వామి గీతాసారానంద అన్నారు. కంచరపాలెం ప్రభుత్వ కెమికల్ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం వివేకానంద స్వామి జయంతి ఉత్సవాల ముగింపు కార్య క్రమంలో స్వామి గీతాసారానంద ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులతో మాట్లాడారు. జాగృతి కాంపిటేషన్స్‌ల ప్రతిభ చూపిన 370 మందికి ప్రతిభ పురస్కారాలను అందజేశారు.

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జితో జిల్లా నేతలు భేటీ

మహారాణిపేట, జనవరి 10: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిగా నూతనంగా నియమితులైన మాణిక్యంఠాకూర్‌ను బుధ వారం విశాఖ జిల్లా ఆ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడలో పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు గొం పా గోవిందరాజు ఆధ్వర్యంలో ఠాకూరుతో వారు సమావేశమయ్యారు. ఆయనతో జిల్లాలో పార్టీ పరిస్థితులపై చర్చించారు.

నేటితో ముగియనున్న మార్గశిర మాస ఉత్సవాలు

జగదాంబ కూడలి, జనవరి 10: వన్‌టౌన్‌లోని కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిరమాస ముగింపు ఉత్సవాలు ముగింపు పురస్కరించుకుని అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. చివరి గురువారం కావడంతో దర్శనాలకు అధిక సంఖ్య భక్తుల వచ్చే అవకాశం ఉంది. దీంతో ఇబ్బంది తలెత్తకుండా క్యూలైన్లు ఏర్పాటు చేశారు. బుధవారం అర్ధరాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఒంటి గంట సమయంలో భక్తులకు దర్శనం అవకాశం కల్పిస్తారు. సహస్రఘటాభిషేకం గురువారం సాయంత్రం 4 గంటలకు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆలయంలో దర్శనాలను రాత్రి 7 వరకు నిలిపివేస్తామని ఈవో కె.శిరీష తెలిపారు.

కిటకిటలాడిన రైళ్లు, బస్సులు

- » ప్రారంభమైన సంక్రాంతి సందడి
- » రత్నాచల్, గోదావరి ఎక్స్‌ప్రెస్‌లకు రద్దీ
- » కిక్కిరిసిన ద్వారకా కాంప్లెక్స్
- » టికెట్ కౌంటర్ల వద్ద బారులు
- » 130 ప్రత్యేక బస్సులు నడిపిన పీటీడీ అధికారులు



రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ వద్ద రద్దీ



బస్సు ఎక్కేందుకు అవస్థలు

విశాఖపట్నం, జనవరి 10: సంక్రాంతి సందర్భంగా బుధవారం విశాఖ రైల్వేస్టేషన్ ప్రయాణికులతో కిటకిటలాడింది. ఉదయం 6.15 గంటలకు బయలుదేరే జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌నుంచి సాయంత్రం గోదావరి ఎక్స్‌ప్రెస్ వరకు రద్దీ కొనసాగింది. కోస్తాంధ్ర, ఉత్తరాంధ్రలోని విజయవాడ, రాజమండ్రి, శ్రీకాకుళం ప్రాంతాలకు వెళ్లే రైళ్లు కిక్కిరిసిపోయాయి. విజయవాడ పరిసర ప్రాంతాలకు కొంతమంది విశాఖ-లింగంపల్లి జన్మభూమి, విశాఖ- గుంటూరు సింహాద్రి రైళ్లను ఆశ్రయించారు. ఇక శ్రీకాకుళం రోడ్డు, పలాస, సోంపేట, ఇచ్ఛాపురం వైపు వెళ్లేవారు మధ్యాహ్నం 3.20 గంటలకు విశాఖ-భువనేశ్వర్ ఇంటర్‌సిటీలో బయలుదేరారు.

రత్నాచల్‌కు అసాధారణ రద్దీ

విజయవాడ రత్నాచల్ మధ్యాహ్నం 12.15 గంటలకు విశాఖ చేరాల్సి ఉండగా, 1.10 గంటలకు వచ్చిం ది. 12.55 గంటలకు ఇక్కడి నుంచి బయలుదేరాల్సిన రైలు 1.40 గంటల సమయంలో ప్లాట్‌ఫామ్ విడిచిపెట్టింది. ఈ రైలును ఆశ్రయించిన వారిలో అధికశాతం విద్యార్థులు. వివిధ కళాశాలల్లో చదువుతూ హాస్టల్స్‌లో ఉన్నవారంతా విజయవాడ, రాజమండ్రి, సామర్లకోట, నిడదవోలు, తాడేపల్లిగూడెం తదితర ప్రాంతాలకు బయలుదేరడంతో రైలు కిటకిటలాడింది. సాయంత్రం గోదావరి ఎక్స్‌ప్రెస్ పరిస్థితి ఇలానే ఉంది.

కిక్కిరిసిన ద్వారకా కాంప్లెక్స్

ద్వారకాబస్‌స్టేషన్: సంక్రాంతి ప్రయాణికుల తాకిడితో బుధవారం ఆర్టీసీ 130 ప్రత్యేక సర్వీసులు నడిపింది. హైదరాబాద్ నుంచి విశాఖకు 10, విజయవాడ నుంచి విశాఖకు పది, విశాఖ నుంచి రాజమండ్రికి 10, కాకినాడకు 5, శ్రీకాకుళం 50, విజయనగరం 20, బొబ్బిలి 15, సాలూరు 15 బస్సులు ఆపరేట్ చేసింది. దీంతో టికెట్ బుకింగ్ కౌంటర్లు నిండిపోయాయి. ప్రయాణికుల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఉదయం ఆరు గంటల నుంచే బుకింగ్ కౌంటర్లు పనిచేశాయి. వాల్తేరు, మద్దిలపాలెం, విశాఖడిపోమేనేజర్లు, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్లు సిటీ, ఎక్స్‌ప్రెస్, అల్ట్రాడీలక్స్, మెట్రో సర్వీసులను సిద్ధం గా ఉంచారు. డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ జి. సత్యనారాయణ, రీజనల్ మేనేజర్ ఎ.అప్పలరాజు పర్యవేక్షించారు.

'కౌన్సిల్ చర్య అప్రజాస్వామికం'



మాట్లాడుతున్న జనసేన కార్పొరేటర్ నాగరాజు

అల్లిపురం, జనవరి 10: జీవీఎంసీ కౌన్సిల్‌లో అప్రజాస్వామికంగా తనను సస్పెండ్ చేశారని 32వ వార్డు కార్పొరేటర్, జనసేన నాయకులు కందుల నాగరాజు ఆరోపించారు. మంగళవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో పారిశుధ్య కార్మికుల సమస్యలపై ప్రశ్నించానని, దీనిపై సమాధానం చెప్పకుండా మేయర్ ఏకపక్ష నిర్ణయంతో తనను సస్పెండ్ చేశారన్నారు. వార్డుల్లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయిండం లేదని అన్నారు.వార్డులో రూ.32 లక్షలతో చేపట్టిన కల్యాణమండపం పనులను నిలిపివేశారని మండిపడ్డారు.

'సమావేశం మధ్యలో కమిషనర్ వెళ్లడం సరికాదు'

విశాఖపట్నం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ బడ్జెట్ సమావేశం జరుగుతుండగానే కమిషనర్ సాయికాంత్‌వర్మ అర్థాంతరంగా వెళ్లిపోవడం సరికాదని జనసేన కార్పొరేటర్లు అభిప్రాయపడ్డారు. జీవీఎంసీలోని జనసేన ఫ్లోర్‌లీడర్ కార్యాలయంలో ఆ పార్టీ ఫ్లోర్‌లీడర్ బీశెట్టి వసంతలక్ష్మి కార్పొరేటర్లు కందులనాగరాజు, మహ్మద్‌సాధిక్ మాట్లాడారు.

పాత సినిమాలు ప్రదర్శన

సీతంపేట: ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో వైజా గ్ ఫిల్మ్‌సొసైటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సినిమాలు ప్రదర్శనల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వైజాగ్ ఫిల్మ్ సొసైటీ కార్యదర్శి నరవ ప్రకాశరావు మాట్లాడుతూ, పాత సినిమాలు ఆణిముత్యాలని కొనియాడారు.

శ్రీ ప్రకాష్ విద్యానికేతన్‌లో సంక్రాంతి సంబరాలు



వివిధ వేషధారణల్లో చిన్నారులు

సీతమ్మధా ర, జనవరి 10: సీతమ్మధారలోని శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ పాఠశాల ఆవరణలో సం క్రాంతి సంబరాలను కన్నుల పండువగా నిర్వహించారు. ఆవరణను రంగవల్లులతో అలంకరించారు. భోగి మంటలతో పండగ వాతావరణం నెలకొంది. చిన్నారులకు భోగి పండ్లు పోశారు. గొబ్బెమ్మల చుట్టు తిరుగుతూనృత్యాలు చేశారు. హరిదాసుల కీర్తనలు, కొమ్ముదాసరుల దీవెనలు, గాలిపటాలు, డూడూ బసవన్నల ప్రదర్శనలు నిర్వహించారు. వివిధ రకాల వంటలతో కూడిన స్టాల్స్‌ను కూడా ఏర్పాటు చేశారు. రంగోలి పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. పాఠశాల డైరెక్టర్ చిట్టూరి వాసు ప్రకాష్ పాల్గొని విద్యార్థులు, ఉపాధ్యాయులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

'రైల్వేలో పాత పెన్షన్ కొనసాగించాలి'

మర్రిపాలెం, జనవరి 10: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త పెన్షన్ ను రద్దు చేసి, పాత విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బుధవారం స్థానిక ఇంజనీరింగ్ బ్రాంచివద్ద సిబ్బంది ధర్నా చేపట్టారు. ఆలిండియా రైల్వేమెన్స్ ఫెడరేషన్ జోనల్ సెక్రటరీ బి. దామోదరావు,జోనల్‌అధ్యక్షుడు రావు,కార్యదర్శి సోమేశ్వరరావు ఉన్నారు.

ఆర్టీసీ ప్రయాణికులకు రాయితీ

ద్వారకాబస్‌స్టేషన్, జనవరి 10: సంక్రాంతి ప్రయాణికులకు ఆర్టీసీ ప్రత్యేక రాయితీని ప్రకటించింది. ఒకేసారి రాను పోను టికెట్‌ను బుక్ చేసుకుంటే చార్జీ మొత్తంలో పది శాతం రాయితీ ఇస్తున్నట్టు ప్రకటించింది. దూరప్రాంతాలతో పాటు జోనల్ పరిధిలోని రాజమండ్రి, కాకినాడ, శ్రీకాకుళం, విజయనగరం ప్రాంతాల సర్వీసులకు రాయితీ వర్తిస్తుందని ఆర్ఎం ఎ.అప్పలరాజు తెలిపారు.

అంగన్‌వాడీల వినూత్న నిరసన

సిరిపురం, జనవరి 10: అంగన్‌వాడీల నిరవధిక సమ్మె బుధవారం నాటికి 30వ రోజుకు చేరుకుంది. దీంతో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద కొనసాగుతున్న శిబిరంలో 30వ అంకె ఆకారంలో వినూత్న నిరసన తెలిపారు. వారి దీక్షలకు అఖిలపక్ష రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాల నేతలు సంఘీభావం తెలిపారు. ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ జనసేన పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. సీపీఎం, సీపీఐ, ఎస్‌యూసీఐ నాయకులు బి.పద్మ, ఎస్.కె.రెహ్మాన్, యూనియన్ అధ్యక్షులు వై.తులసి, వెంకటలక్ష్మి, శ్యామల, రామలక్ష్మి, సీఐటీయూ అధ్యక్ష, కార్యదర్శులు కేఎం శ్రీనివాసరావు, ఆర్కేఎస్వీ కుమార్, బి.జగన్ తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్ఎస్ఐలో హిందీ కవి సమ్మేళనం

విశాఖపట్నం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ఫిషరీస్ సర్వే ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఐ)లో గురువారం నిర్వహించిన హిందీ కవి సమ్మేళనానికి డీఆర్ఎం సౌరబ్ ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచం నలుమూలలా విస్తరించిన రాజభాష హిందీలో ప్రావీణ్యం సాధించడం, రచనలు చేయడం గొప్ప విషయమన్నారు. డి. భామిరెడ్డి అధ్యక్షత వహించగా మనోజ్ కుమార్ సాహూ, యు.శ్రీధర్, సిఫ్‌నెట్, నిఫాట్, ఆకాశవాణి, వీఎస్ కృష్ణా కాలేజీల ప్రతినిధులు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాల ఏర్పాట్లు పరిశీలన

విశాఖపట్నం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 12 నుంచి 15 వరకు ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ మైదానంలో బీజేపీ ఆధ్వర్యంలో జరగనున్న సంక్రాంతి సంబరాల ఏర్పాట్లను బుధవారం పార్టీ నాయకులు పరిశీలించారు. కన్వీనర్ రామకోటయ్య, పార్టీ నగర అధ్యక్షులు రవీంద్ర, పార్టీ నాయకులు కరణం నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

కిరండోల్ రైళ్లు జగదల్‌పూర్ వరకే...

విశాఖపట్నం, జనవరి 10: కేకే లైనులో దంతెవాడ-కామలూర్ స్టేషన్ల మధ్య భద్రతా నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో విశాఖ, కిరండోల్ మధ్య రైళ్లను విశాఖ, జగదల్‌పూర్ మధ్య నడిపించనున్నట్టు సీనియర్ డీసీఎం ఏకే త్రిపాఠి తెలిపారు. 18514 నంబరు గల నైట్ ఎక్స్‌ప్రెస్, 08551 నంబరు గల డే ఎక్స్‌ప్రెస్ ఈనెల 10,11 తేదీల్లో విశాఖ నుంచి జగదల్‌పూర్ వరకు...తిరుగు ప్రయాణంలో 18513 నంబరు నైట్, 08552 నంబరు గల డే ఎక్స్‌ప్రెస్ 11, 12 తేదీల్లో జగదల్‌పూర్- విశాఖ మధ్య నడుస్తాయన్నారు.

'ఉద్యోగ, కార్మికులకు రెండు అసెంబ్లీ స్థానాలు కేటాయించాలి'

విశాఖపట్నం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): వచ్చే ఎన్నికల్లో జిల్లాలోని రెండు అసెంబ్లీ స్థానాల ఉద్యోగ, కార్మికులకు కేటాయించాలని జీవీఎంసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ సెక్రటరీ వీవీ వామనరావు సీఎం జగన్‌కు లేఖ రాశారు. పెట్టుబడిదారులు, ధనవంతులు, సమాజంలో బలమైన వర్గాలకు చెందినవారికే టికెట్లు కేటాయించకుండా కార్మికులు, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు వీలుగా రెండు సీట్లను వారికి ఇవ్వాలన్నారు.

నేడు జడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు

విశాఖపట్నం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): జిల్లా పరిషత్ స్థాయీ సంఘ సమావేశాలు చైర్‌పర్సన్ సుభద్ర అధ్యక్షతన గురువారం జరుగుతాయని సీఈవో ఎం.పోలి నాయుడు తెలిపారు. ఉదయం రెండు, ఐదు, మధ్యాహ్నం 4, 6, 1,3,7 స్థాయీ సంఘ సమావేశాలు జరుగుతాయన్నారు.

బాలికపై అత్యాచారం కేసులో ఇద్దరి అరెస్టు

అదనపు ఎస్పీ ప్రతాప్ శివకిశోర్

చింతపల్లి, జనవరి 10: అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలంలోని ఒక గిరిజన గ్రామంలో పదకొండేళ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడి, హత్య చేసిన ఇద్దరిని అరెస్టు చేసినట్టు అదనపు ఎస్పీ కె.ప్రతాప్ శివకిశోర్ తెలిపారు. సబ్ డివిజన్ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల రెండో తేదీ ఉదయం ఇంట్లో ఒంటరిగా ఉన్న బాలికను గ్రామానికి చెందిన పాంగి రమేశ్ (19) పక్కనే ఉన్న ఇంట్లోకి లాక్కెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడన్నారు. ఈ విషయం బాలిక బయటకు చెబుతుందనే భయంతో తన స్నేహితుడు గెమ్మెలి సీతన్నతో కలిసి హత్య చేయాలని నిర్ణయించుకున్నాడన్నారు. గంటల వ్యవధిలోనే బాలిక ఇంట్లోకి వెనుక నుంచి ప్రవేశించారని, ఆమె రక్షించుకునే ప్రయత్నం చేసినప్పటికీ ఛాతీపై రమేశ్ బలంగా తన్నడంతో కింద పడిపోయిందన్నారు. బాలికను చంపే ముందు రమేశ్, సీతన్న అత్యాచారం చేశారన్నారు. అనంతరం గొంతు నులిమి చంపి, దూలానికి చున్నీతో ఉరి వేసుకున్నట్టుగా సీన్ చిత్రీకరించి వెళ్లిపోయారన్నారు. పొలం నుంచి ఇంటికి వచ్చిన బాలిక తల్లిదండ్రులు...కుమార్తె ఉరి వేసుకుని ఉండడం చూసి కన్నీరుమున్నీరుగా విలపించి మరుసటిరోజు సమాధి చేశారన్నారు. అయితే బాలికను రమేశ్ చేయిపట్టుకుని పక్క ఇంట్లోకి తీసుకువెళ్లడాన్ని చూసిన పిల్లలు విషయాన్ని ఆమె తల్లిదండ్రులకు చెప్పారని, దీంతో వారు ఈ నెల ఐదో తేదీన జీకే వీధి పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. కేసు నమోదుచేసిన పోలీసులు ఆరో తేదీన వైద్యులు, రెవెన్యూ అధికారులతో గ్రామానికి వెళ్లి మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం చేయించగా అత్యాచారం జరిగిందని, హత్య చేశారని నిర్ధారణ జరిగిందన్నారు.దీంతో నిందితులు రమేశ్, సీతన్నలపై అత్యాచారం, హత్య, పోక్సో చట్టాల కింద కేసు నమోదు చేశామన్నారు. నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచామన్నారు. ఈ సమావేశంలో సీఐ అశోక్‌కుమార్, ఎస్ఐ అప్పలసూరి పాల్గొన్నారు.

బంగారు పతక విజేతకు 'సినర్జీ' ఎయిర్ రైఫిల్



పోర్టు చైర్మన్‌నుంచి ఎయిర్ రైఫిల్ అందుకుంటున్న దీప్తి

విశాఖపట్నం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ఎయిర్ రైఫిల్ పోటీలలో బంగారు పతకం సాధించి, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(శాయ్) శిక్షణకు ఎంపికైన పోర్టు ఉద్యోగిని దీప్తి గొన్నబత్తులకు సినర్జీ షిప్పింగ్ కంపెనీ ఎయిర్ రైఫిల్‌ను స్పాన్సర్ చేసింది. దీనిని పోర్టు ఛైర్మన్ అంగముత్తు చేతులు మీదుగా సినర్జీ సీఈఓ మిరియాల వేణుగోపాల్ బుధవారం అందజేశారు. దీప్తి పోర్టులో క్యాజువల్ వర్కర్‌గా పనిచేస్తోంది. జిల్లా, రాష్ట్రస్థాయి అండర్ -19లో బంగారు పతకం అందుకుంది. జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు వీలుకు శిక్షణకు అర్హత సాధించింది. దీనికి ఖరీదైన ఎయిర్ రైఫిల్ అవసరం కావడంతో పోర్టు ట్రాఫిక్ మేనేజర్ రత్నశేఖర్ విజ్ఞప్తి మేరకు సినర్జీ సంస్థ దీనిని సమకూర్చింది.

కొనసాగుతున్న సమగ్రశిక్షా ఉద్యోగుల సమ్మె

కంచరపాలెం, జనవరి 10: అధికారుల బెదిరింపులకు భయపడేది లేదని సమగ్ర శిక్షా ఉద్యోగులు తేల్చి చెప్పారు. హక్కుల సాధనకు 22 రోజులుగా శాంతియుతంగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం బెదిరింపులకు గురిచేస్తోందని ఉద్యోగుల జేఏసీ జిల్లా నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా సమగ్ర శిక్షలో పలువురికి మంజూరు చేసిన షోకాజ్ నోటీసులకు సమాధానాలు రాసి, సమగ్ర శిక్ష అధికారులకు అందజేశారు. బెదిరింపులు, ఒత్తిళ్లకు తలొగ్గి సమ్మెను విరమించేదిలేదని తేల్చి చెప్పారు. ఉద్యోగ భద్రతపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ వచ్చేవరకు సమ్మె కొనసాగుతుందన్నారు.

సీఐఐ ఆధ్వర్యంలో 'బ్లూమ్ - టెక్ చార్జ్'

విశాఖపట్నం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) దక్షిణ ప్రాంత ఆర్యోగ సదస్సును గురువారం నిర్వహించింది. స్థానిక హోటల్‌లో 'బ్లూమ్ - టెక్ చార్జ్' పేరుతో ఏర్పాటు చేసిన ఈ సదస్సుకు సీపీ రవిశంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహిళలు ఆరోగ్యంగా కుటుంబమంతా బాగుంటుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఉమ, ఎం.లక్ష్మి, డాక్టర్ రమాదేవి, లాల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

12న జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సమావేశం

38 అంశాలతో సిద్ధమైన అజెండా

విశాఖపట్నం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సమావేశం ఈనెల 12న నిర్వహించనున్నట్టు జీవీఎంసీ కార్యదర్శి పి.నల్లనయ్య తెలిపారు. మేయర్ గొలగాని హరివెంకటకుమారి అధ్యక్షతన జరిగే సమావేశానికి 38 అంశాలతో అజెండా సిద్ధం చేసి, సభ్యులకు అందజేశామన్నారు. కాగా కొన్ని వివాదాస్పద పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపు ప్రతిపాదనలు టేబుల్ అజెండాగా ప్రవేశపెట్టనున్నారని కొందరు వైసీపీ కార్పొరేటర్లు ఆరోపిస్తున్నారు.

విహారంలో విషాదం

- » రోడ్డు రోలర్‌ను ఢీకొన్న బైక్ » ఇద్దరు డిగ్రీ విద్యార్థులు మృతి
- » అరకులోయ నుంచి పాడేరు వెళుతుండగా ప్రమాదం
- » మృతులిద్దరూ సాలూరు మండలం నడిమివలస వాసులు





రవితేజ, వాసు (ఫైల్ ఫొటోలు)

అరకులోయ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): మన్యంలో పర్యాటక ప్రదేశాలను తిలకించేందుకు వచ్చిన ఇద్దరు డిగ్రీ విద్యార్థులు బుధవారం సాయంత్రం అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగుడ మండలం కురిడి వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మృతులు పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు మండలం నడిమివలస గ్రామానికి చెందినవారిగా గుర్తించారు. పోలీసుల కథనం ప్రకారం...నడిమివలసకి చెందిన పీడరపు రవితేజ (20), మెలిక వాసు (20) విశాఖపట్నంలోని ఒక ప్రైవేటు కాలేజీలో డిగ్రీ చదువుతున్నారు. విహారయాత్రకని మరో నలుగురు తోటి విద్యార్థులతో కలిసి మూడు బైక్‌లపై బుధవారం అరకులోయ చేరుకున్నారు. ఇక్కడ సందర్శనీయ ప్రదేశాలను తిలకించి రాత్రికి పాడేరు చేరుకుని, అక్కడ బస చేసి గురువారం తెల్లవారుజామున వంజంగి హిల్స్‌కు వెళ్లాలని భావించారు. పగలంతా అరకులోయ చుట్టుపక్కల ప్రాంతాలను చూసి సాయంత్రం పాడేరు బయలు దేరారు. డుంబ్రిగుడ మండలం కురిడి వద్ద నిలిచివున్న రోడ్డు రోలర్‌ను రవితేజ, వాసు ప్రయాణిస్తున్న బైక్ బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో రవితేజ అక్కడికక్కడే మృతిచెందగా, వాసుకు తీవ్రగాయాలవడంతో అరకులోయ ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం అరకులోయ ఏరియా ఆస్పత్రి మార్చురీలో భద్రపరిచారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు రైతుబజార్లలో స్టాళ్ల కేటాయింపు

- » లాటరీ ద్వారా ఎంపిక చేయనున్న జేసీ

(విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి)

నగరంలోని పలు రైతు బజార్లలో ఖాళీగా ఉన్న స్టాళ్లను డ్రా తీయడం ద్వారా రైతులకు అప్పగించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. నగరంలో 13 రైతుబజార్లు ఉండగా చాలా మంది అనర్హులు రైతులుగా కార్డులు తీసుకున్నారు. దీంతో జేసీ విచారణ చేయించారు. 161 మందికి భూములే లేవని తెలిసి వారు కార్డులు రద్దు చేశారు. వారి స్థానంలో కొత్త వారికి అవకాశం కల్పించాలని నిర్ణయించారు. స్టాళ్లు 161, దరఖాస్తులు 786 రావడంతో లాటరీ ద్వారా స్టాళ్లు కేటాయించాలని నిర్ణయించారు. బజార్లలో సాయంత్రం కూరగాయల విక్రయాలు ప్రారంభించిన నేపథ్యంలో ఉదయం 161 మందికి, సాయంత్రం 161 మందికి.. మొత్తం 322 మంది కొత్తరైతులకు అవకాశం కల్పించాలని నిర్ణయించారు. దరఖాస్తుదారులంతా గురువారం సాయంత్రం నాలుగు గంటలకు జేసీ కార్యాలయానికి రావాలని, వారి సమక్షంలోనే లాటరీ తీసి స్టాళ్లు కేటాయిస్తామని జాయింట్ కలెక్టర్ కేఎస్ విశ్వనాథన్ ప్రకటించారు. దరఖాస్తుదారుల జాబితాను కూడా జిల్లా వెబ్‌సైట్‌లో ఉంచామన్నారు. స్టాళ్ల కేటాయింపుపై వైసీపీ నేతల నుంచి పెద్దఎత్తున ఒత్తిడి వచ్చినప్పటికీ జేసీ నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటున్నారు.

దీవెన కోసం తిప్పలు

... 5వ పేజీ తరువాయి

ఫీజులను ఇటీవల విడుదల చేసిన ప్రభుత్వం...వాటిని జమ చేయడంలో కూడా మరింత జాప్యం చేస్తుండడం పట్ల విద్యార్థులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. తమ సమస్యను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళ్లినా ప్రయోజనం లేకుండా పోతోందని విద్యార్థులు వాపోతున్నారు. గతంలో ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని నేరుగా కాలేజీ యాజమాన్యాలకు చెల్లించేది. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ విధానంలో మార్పులు చేసింది. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ పేర్లను జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెనగా మార్చింది. భాగంగా కాలేజీకి చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను, విద్యార్థికి చెల్లించే స్కాలర్‌షిప్ మొత్తాన్ని విద్యార్థి తల్లి అకౌంట్‌లో జమ చేస్తోంది. తల్లి అకౌంట్‌లో జమ అయిన ఫీజు మొత్తాన్ని తీసుకువెళ్లి కాలేజీలకు చెల్లించాల్సి ఉంటుంది. బటన్ నొక్కితే నేరుగా తల్లి ఖాతాలోకే ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ మొత్తాలు జమవుతున్నాయంటూ ఊదరగొడుతోంది. కానీ, వాస్తవ పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉంది. సీఎం బటన్ నొక్కినా లబ్ధిదారుల ఖాతాల్లో వెంటనే డబ్బులు జమ కావడం లేదు. అదేమీ పట్టించుకోకుండా కొన్ని కళాశాలల యాజమాన్యాలు తమకు ఫీజులు చెల్లించాలంటూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకువస్తున్నాయి. దీంతో గత్యంతరం లేక అప్పోసొప్పో చేసి కడుతున్నారు. గతంలో మాదిరిగా కళాశాలలకే ప్రభుత్వం ఫీజులు చెల్లిస్తే తమకు ఈ ఇబ్బంది ఉండదని తల్లిదండ్రులు వాపోతున్నారు.

అంగన్‌వాడీలకు నోటీసులు

... 5వ పేజీ తరువాయి

నిరాకరించినా గోడకు అంటిస్తున్నారు.

జిల్లావ్యాప్తంగా బుధవారం ఒక్కరోజే సుమారు 400 మందికి ఈ షోకాజ్ నోటీసులు జారీచేసినట్టు చెబుతున్నారు. గురువారం కూడా ఈ కార్యక్రమం కొనసాగించనున్నారు. ఈ షోకాజ్ నోటీసులు పీడీ పేరుతో జారీఅయ్యాయి. మూడు పేజీల నోటీసులో ప్రాజెక్టు, సిబ్బంది పేరుతోపాటు ప్రాంతం, కోడ్ వంటి వివరాలున్నాయి. ఉద్యోగ నిబంధన ఉల్లంఘన, తగిన క్రమశిక్షణ చర్యలు తీసుకునేందుకు సంజాయిషీ కోరడం...అంటూ షోకాజ్‌లో పేర్కొన్నారు. సిబ్బంది సమ్మెకు వెళ్లినప్పటి నుంచి ఇప్పటి వరకూ జరిగిన పరిణామాలు, సమ్మె వల్ల గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు కలుగుతున్న ఇబ్బందులతోపాటు అనేక అంశాలను ఇందులో పేర్కొన్నారు. మొత్తం 12 పాయింట్లతో ఈ నోటీసులను జారీచేశారు. గత నెల 12 నుంచి విధులకు దూరంగా ఉన్నారని, షోకాజ్‌లో పైన పేర్కొన్న పరిస్థితుల్లో సూచిక (2), (3), (4) ప్రకారం ప్రభుత్వం పొందుపరిచిన విధులను, బాధ్యతలను విస్మరించి నందుకు విధుల నుంచి ఎందుకు తొలగించకూడదో నోటీస్ అందిన పది రోజుల్లో వివరణ ఇవ్వాలంటూ పేర్కొన్నారు. తగిన సమయంలో వివరణ ఇవ్వకపోయినట్టయితే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామంటూ పేర్కొన్నారు. ఉద్యోగుల ఎంపిక కమిటీ ఆదేశాలు మేరకు షోకాజ్ జారీ చేసినట్టు పీడీ ఆ షోకాజ్‌లో వెల్లడించారు. వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది ద్వారా ఈ నోటీసులు ఇస్తున్నారు.

తక్షణం విధుల్లో చేరండి

... 5వ పేజీ తరువాయి

లేకపోతే తొలగిస్తామని హెచ్చరించారు. అయినా ఉద్యోగులు పట్టించుకోకుండా బుధవారం యథావిధిగా ఆందోళన కొనసాగించారు.

నవంబరు నెల జీతం అందలేదు

సమగ్రశిక్షా ఉద్యోగులకు సుమారు ఏడాది నుంచి సమయానికి జీతం ఇవ్వడం లేదు. ఒక్కొక్కసారి రెండు, మూడు నెలలు పడుతోంది. ఈ నేపథ్యంలోనే ఉద్యోగులు ఆందోళన చేస్తున్నారు. దీంతో నవంబరు నెల జీతం బిల్లు పెట్టడానికి అధికారులు ముందుకురాలేదు. పండుగ సమయంలో జీతం ఇవ్వకపోవడం అన్యాయమని ఉద్యోగులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

కార్పొరేటర్లకు వైసీపీ బుజ్జగింపు

... 5వ పేజీ తరువాయి

కార్పొరేటర్లు సిట్టింగ్ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డికి టికెట్టు ఇవ్వాల్సిందేనని సుబ్బారెడ్డి ఎదుట పట్టుపట్టినట్టు సమాచారం. ఇక ఉత్తర నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్లు మాత్రం కేకే రాజు అభ్యర్థిత్వానికి సుముఖత వ్యక్తంచేస్తూ...వార్డుల్లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయింపు పెంచాలని సుబ్బారెడ్డిని కోరినట్టు తెలిసింది.

'రామరాజ్యం కాంగ్రెస్‌తోనే సాధ్యం'

డాబాగార్డెన్స్, జనవరి 10: మహాత్మాగాంధీజీ కలలుగన్న సెక్యులర్ రామరాజ్యం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని సామాజికవేత్త ప్రియాంక దండి అన్నారు. బుధవారం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మాణిక్యం ఠాగూర్ సమక్షంలో తాను కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు తనను పార్టీలోకి ఆహ్వానించారని తెలిపారు. తన సేవలను పూర్తిస్థాయిలో పార్టీ బలోపేతానికి అందిస్తానని తెలిపారు.

ఎర్నిమాంబ ఆలయ హుండీ లెక్కింపు

జ్ఞానాపురం: స్థానిక ఎర్నిమాంబ అమ్మవారి దేవస్థానంలో బుధవారం దుర్గాలమ్మ దేవాలయ ఈఓ శేఖర్ బాబు పర్యవేక్షణలో హుండీ లెక్కించారు. నవంబరు 23 నుంచి జనవరి10 వరకు 48 రోజులకుగాను రూ.15,02,020 లక్షల ఆదాయం వచ్చినట్టు ఆలయ ఈవో డి.వి.ఎస్.సురేష్ బాబా తెలిపారు.

దామన్‌జోడి, బైగూడ మధ్య కొత్త డబ్లింగ్ లైను పరిశీలన

విశాఖపట్నం, జనవరి 10: కోరాపుట్, సింగపూర్ డబ్లింగ్ లైను ప్రాజెక్టుకు సంబంధించి దామన్‌జోడి, బైగూడ స్టేషన్ల మధ్య 14.6 కి.మీ మేర కొత్తగా నిర్మించిన డబ్లింగ్ లైనును సౌత్ ఈస్టర్న్ రైల్వే సర్కిల్ సేఫ్టీ కమిషనర్ బ్రిజేష్‌కుమార్ మిశ్రా బుధవారం పరిశీలించారు. ఈ మార్గంలో ట్రాక్‌తోపాటు నిర్మించిన వంతెనలు, మలుపులు తనిఖీ చేశారు. అనంతరం నిర్వహించిన స్పీడ్ ట్రయిల్ రన్ విజయవంతం కావడంతో పూర్తిస్థాయి రాకపోకలకు అనుమతిచ్చారు. ఈ పర్యటనలో డీఆర్ఎం సౌరబ్‌ప్రసాద్‌తోపాటు చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి.శ్రీనివాసరావు, చీఫ్ ఇంజనీర్ ధనుంజయ్‌రావు, చీఫ్ బ్రిడ్జి ఇంజనీర్ వీఎస్‌కే.రాజ్‌కుమార్‌లున్నారు.

కొత్తమ్మ తల్లికి అద్దాలతో అలంకరణ



తగరపువలస, జనవరి 10 : సంతపేటలో ఉన్న కొత్తమ్మతల్లి అమ్మవారిని అర్చకులు బుధవారం అద్దాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా మహిళలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసారు. ఈ కార్యక్రమంలో అద్దాల దాతలు శంకరరెడ్డి, రమాదేవి, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

చిట్టివలసలో 'ఆడుదాం ఆంధ్రా'

తగరపువలస, జనవరి 10 : చిట్టివలస బంతాట మైదానంలో బుధవారం నుంచి ఆడుదాం ఆంధ్రా క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. పోటీలను ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజుల పాటు పోటీలు జరుగుతాయని, విజేతలక సంక్రాంతి రోజున బహుమతులు అందిస్తామని చెప్పారు. ఇదే మైదానంలో కబడ్డీ పోటీలు కూడా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు నందీస్, వెంకటరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, రామునాయుడు పాల్గొన్నారు.

పద్మనాభంలో...

పద్మనాభం : మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం నుంచి ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి పోటీలు ప్రారంభమయ్యాయి. పద్మనాభంలోని గోస్తనీ విద్యాపీఠ్‌లో వాలీబాల్, బ్యాడ్మింటన్, కేజీబీవీ, రెడ్డిపల్లిలో కబడ్డీ, కృష్ణాపురంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఎంపీపీ కె.రాంబాబు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రభాకరరావు, వైసీపీ మండల అధ్యక్షుడు కె. లక్ష్మణరావు, ఈఓఆర్డీ కుమార్, వైసీపీ నాయకులు పద్దు, సన్యాసినాయుడు, ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సూర్యనారాయణ పాల్గొన్నారు.

సెలవుల్లో తరగతులు నిర్వహించరాదని వినతి

ఆరిలోవ, జనవరి 10 : సంక్రాంతి సెలవుల్లో ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు తరగతులు నిర్వహిస్తే వాటి గుర్తింపును రద్దుచేయాలని కోరుతూ ఏబీవీపీ ప్రతినిధులు డీఈఓ చంద్రకళకు బుధవారం ఆమె కార్యాలయంలో వినతిపత్రం అందించారు.ఈసందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ ఉమ్మిడి నితిన్ మాట్లాడుతూ నగరంలో కొన్ని కార్పొరేట్ పాఠశాలలు ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరించి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్నారన్నారు. దీనివల్ల విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు.

వంది మందికి వైద్య పరీక్షలు

విశాలాక్షినగర్, జనవరి 10 : జోడుగుళ్లపాలెంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంబేడ్కర్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (యాక్స్) డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఎన్‌ఎస్ఎస్ శిబిరంలో భాగంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు కళాశాల ప్రిన్సిపాల్ పద్మారావు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులు వంద మంది రోగులకు పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఉదయ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బి. సతీష్ పాల్గొన్నారు.

తగరపువలస : జీవీఎంసీ 1వ వార్డులో వైద్య శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీనివాసరావు ఈ శిబిరాన్ని ప్రారంభించారు. వైద్యులు 200 మందికి పరీక్షలు చేసి మందులు అందించారు. ఈ కార్యక్రమంలో ఒకటి, రెండో వార్డులకు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిత్యావసర సరకులు పంపిణీ

తగరపువలస, జనవరి 10 : తగరపువలస పరిసర ప్రాంతాల్లోని నిరుపేదలకు వీఎస్ఆర్ సంస్థ దాతల సహకారంతో బుధవారం నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. వారుంటున్న ప్రాంతాలకు వెళ్లి వీటిని అందించారు.

ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

ఎంవీపీ కాలనీ, జనవరి 10 : ఎంవీపీ కాలనీలోని ఏఎస్ రాజా కళాశాల ఇంటర్ విద్యార్థినిలు బుధవారం ఫెస్ట్ 2024 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇంటర్ బోర్డు రీజనల్ ఇన్‌స్పెక్టర్ ఆర్.సత్యనారాయణ, సంస్థ ఛైర్మన్ డాక్టర్ రాజేంద్ర, కరస్పాండెంట్ విజయ రాజేంద్ర, కార్యదర్శి డాక్టర్ రవీంద్ర ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఫెస్ట్‌లో నగరంలోని వివిధ కళాశాలల విద్యార్థులు కూడా పాల్గొన్నారు. ఉదయం పది నుంచి సాయంత్రం ఐదు వరకూ నిర్వహించిన వేడుకలో ఆటల పోటీలు, నృత్యాలు, ఫుడ్, గేమ్స్, స్టాల్స్ వంటివి ఏర్పాటు చేశారు. అనంతరం భోగి మంట వేసి సంక్రాంతి సంబరాలు జరిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. కాసు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

సినిమా గైడ్

- **డెవిల్ :** జగదాంబ, వెంకటేశ్వర, కామేశ్వరి, శ్రీకన్య, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), శ్రీనరసింహ (గోపాలపట్నం), కన్య-1 (గాజువాక), దుర్గ (మధురవాడ), తాతా (తగరపువలస)
- **బబుల్ గమ్ :** శరత్, రమాదేవి, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), లక్ష్మీకాంత్ (గాజువాక), నటరాజ్-2 (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)
- **సలార్ :** మెలోడి, సంగం, శారద, శ్రీవెంకటేశ్వర, శ్రీరామ, కిన్నెర, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి), లిఖిత(శ్రీహరిపురం), అరుణ (పెదగంట్యాడ), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), శ్రీకన్య కాంప్లెక్స్ (గాజువాక), శ్రీరాములమ్మ (తగరపువలస)
- **పిండం :** మోహిని (గాజువాక)
- **ఆక్వామెన్ :** సుకన్య(గోపాలపట్నం), లక్ష్మీకాంత్ (గాజువాక)
- **హాయ్ నాన్న :** మౌర్య (గోపాలపట్నం), శ్రీకన్య కాంప్లెక్స్ (గాజువాక), గణేష్ (తగరపువలస),

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 25, టమాటా 20, వంకాయలు (తెలుపు) 30, వంకాయలు (నలుపు) 30, బెండకాయలు 56, పచ్చిమిర్చి 38, కాకరకాయలు 52, బీరకాయలు 54, ఆనపకాయలు 20, కాలీఫ్లవర్ 20, క్యాబేజి 16, క్యారెట్ 36, దొండకాయలు 30, బంగాళదుంపలు 19, అరటికాయ (పె)7, మునక్కాడలు (కిలో) 76, అల్లం (పాతది) 110, బరబాటి 48, ముల్లంగి 22, నిమ్మకాయలు (కిలో) 60, గోరుచిక్కుడు 42, దోసకాయలు 34, వెల్లుల్లి (పెద్దవి) 230, కొబ్బరికాయ (పెద్దది) 24, బీన్స్ (పెన్సిల్) 36, ఆగాకర 84, పొటల్స్ 60, కీరదోస 24, కాప్సికమ్ 56, పొట్లకాయ (పెద్దది) 15, చేమదుంపలు 56, చిలగడ దుంపలు 28, కంద 56, దేముడుచిక్కుడు 38, కొండఉసిరి 60, కరివేపాకు (కిలో) 50, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 120, బూడిద గుమ్మడికాయ 26, కర్రపెండలం 26, మామిడి అల్లం 60, బొప్పాయి 30, జామకాయలు (కిలో) 55.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	625
విజయనగరం	629
శ్రీకాకుళం	629

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	70
ఫారం ధర	--	90
విత్ స్కిన్	--	150
స్కిన్‌లెస్	--	160

భూ యాజమాన్య హక్కుల చట్టం రద్దు చేయాల్సిందే

» న్యాయవాదుల భారీ ర్యాలీ, కలెక్టరేట్ ఎదుట ధర్నా



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న న్యాయవాదులు

విశాఖపట్నం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం జీఓ 512 ద్వారా అమలులోకి తీసుకువచ్చిన భూయాజమాన్య హక్కుల చట్టాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ విశాఖపట్నం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు గురువారం ర్యాలీ నిర్వహించారు. ఆ తరువాత కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి పైలా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ జీవో ప్రజల ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తున్నదని, స్థిరాస్తులకు రక్షణ ఉండదని, తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆస్తులను రక్షించాల్సిన ప్రభుత్వమే ఇలాంటి చట్టాలను తేవడం ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యగా అభివర్ణించారు. స్వయం ప్రతిపత్తి కలిగిన న్యాయవ్యవస్థను నిమిత్త మాత్రం చేసి, అనుభవం, న్యాయ పరిజ్ఞానం లేని వారికి అధికారమిచ్చి ప్రజల జీవితాలతో ఆటలాడుతున్నారన్నారు. ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ నెల రోజులుగా న్యాయవాదులంతా నిరసన తెలుపుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఈ చట్టం వల్ల రైతులు, బడుగు, బలహీన వర్గాల భూములు కార్పొరేట్లు, కబ్జాదారుల చేతుల్లోకి వెళ్లిపోతాయని, న్యాయపోరాటం కూడా చేయలేని స్థితిని తీసుకువస్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో గత ఏడాది అక్టోబరులో దీనిని తీసుకువచ్చినా అమలులో లేదని రెవెన్యూ మంత్రి అబద్ధాలు చెబుతున్నారని ఆరోపించారు. ధర్నా అనంతరం న్యాయవాదులంతా కలెక్టరేట్‌లోకి చొచ్చుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట జరిగింది. అనంతరం జేసీ విశ్వనాథన్‌కు వినతిపత్రం సమర్పించారు. అంతకు ముందు జిల్లా కోర్టు అవుట్ గేటు వద్ద ఆందోళన చేపట్టారు. కాసేపు రహదారిపై రాకపోకలు నిలిపివేశారు. అక్కడి నుంచి జగదాంబ సెంటర్, కేజీహెచ్ మీదుగా భారీ ర్యాలీతో కలెక్టరేట్‌కి వెళ్లి అక్కడ ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రతినిధులు, సీనియర్ న్యాయవాదులు , తదితరులు పాల్గొన్నారు.

రూ.2.5 కోట్లతో ఫుట్ ఓవర్ బ్రిడ్జి

» చంద్రంపాలెం హైస్కూల్ విద్యార్థులకు తీరనున్న కష్టాలు


పంతెన... కల నెరవేరేనా?

ఆంధ్రజ్యోతిలో గతంలో వచ్చిన కథనం

కొమ్మాది, జనవరి 10 : చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ రహ దారి దాటేందుకు పడుతున్న ఇబ్బందులకు ఎట్టకేలకు మోక్షం లభించింది. విద్యార్థులు హైవే దాటేప్పుడు ప్రమాదాలకు గురవుతున్న విషయం తెలిసిందే. ఈ విషయమై 'ఆంధ్రజ్యోతి'లో పలుమార్లు కథనాలు ఎట్టకేలకు స్పందించిన ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, 6వ వార్డు కార్పొరేటర్ ముత్తంశెట్టి లక్ష్మీప్రియాంక చొరవతో రూ. 2.50 కోట్ల జీవీఎంసీ నిధులు మంజూరు చేయించారు. ఈ నిధులతో చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదురుగా జాతీయ రహదారిపై పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యంతో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించనున్నారు. ఈమేరకు ఈనెల 12న శంకుస్థాపన చేయనున్నట్టు కార్పొరేటర్ ముత్తంశెట్టి లక్ష్మీప్రియాంక తెలిపారు. బుధవారం ఆమె పీఎంపాలెంలోని వార్డు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఎన్నో దశాబ్దాల నుంచి ఎదుర్కొంటున్న సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే ముత్తంశెట్టి ఎంతో కృషి చేసారన్నారు. అలాగే అదే రోజున ఏడో వార్డులోని సుద్దగెడ్డ వద్ద నిర్మించిన టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు అందించనున్నట్టు తెలిపారు. విలేకరుల సమావేశంలో ఆమెతో పాటు 5 6 7 8 వార్డుల అధ్యక్షులు పోతిన హనుమంతు, పోతిన శ్రీనివాసరావు, పోతిన ఎల్లాజీ. గాదె రోసిరెడ్డి, సంజీవ్, పిళ్లా సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై భోగి మంటలు వేయొద్దు : కమిషనర్

వెంకోజీపాలెం, జనవరి 10 : నగర ప్రజలు భోగి మంటలను రోడ్లపై వేసి అశుభ్రపరచరాదని కమిషనర్ సాయికాంత్ వర్మ కోరారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నగరాన్ని పర్యావరణహితంగా, కాలుష్యరహితంగా తీర్చిదిద్దుతున్నందున, భోగి మంటల్లో వాడి పారేసిన పాత టైర్లు, కాలుష్యాన్ని విరజిమ్మే వస్తువులను వేయకుండా పర్యావరణహితంగా హరిత భోగి నిర్వహించుకోవాలని తెలిపారు. భోగి మంటలు రోడ్లపై వేయడం వల్ల తారు కరిగి రోడ్లు పాడవుతాయని, గుంతలు ఏర్పడతాయని చెప్పారు. ప్రజలు బహిరంగ ప్రదేశాలు, మైదానం, ఖాళీ స్థలాల్లో మంటలు వేసుకోవాలని కోరారు. ఎవరైనా రోడ్లపై భోగి మంటలు వేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అప్పన్న సన్నిధిలో సంక్రాంతి సంబరాలకు విస్తృత ఏర్పాట్లు

దర్శన వేళల్లో స్వల్ప మార్పులు



ఏర్పాటు చేస్తున్న పూరి గుడెసెలు

సింహాచలం, జనవరి 10 : సింహాచలం దేవస్థానంలో సంక్రాంతి సంబరాలకు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. మాడవీధులను రంగవల్లులతో శోభాయమానంగా తీర్చిదిద్దడంతో పాటు పల్లె వాతావరణం ఉట్టిపడేలా పూరిగుడెసెలు నిర్మిస్తున్నారు. అలాగే భోగి మంట వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. భోగి రోజున సాయంత్రం 4 నుంచి 6 గంటల మధ్య అప్పన్న ఆలయంలో గోదారంగనాథుల కల్యాణం జరగనుంది. ఆ రోజు ఉదయం జరగాల్సిన స్వామివారి నిత్య కల్యాణం కూడా సాయంత్రం చేయనున్నారు.15న మకర సంక్రాంతి పురస్కరించుకుని ఉత్తరాయన పుణ్యకాలం ప్రత్యేక పూజలు జరగనుండడంతో ఉదయం 8నుంచి 9 గంటల మధ్య భక్తులకు దర్శనాలు లభించవు. కనుమ రోజున సాయంత్రం కొండ దిగువన స్వామివారి ఉద్యానవనంలో గజేంద్రమోక్షోత్సవం జరగనుంది. ఆ రోజు సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే దర్శనాలు లభిస్తాయి. 6 తరువాత నుంచి మరుసటి రోజు ఉదయం ప్రభాత ఆరాధనల తరువాత యథావిధిగా భక్తులకు దర్శనాలు కల్పిస్తారు. ఆలయంలో పలు వార్షికోత్సవాలు జరగాల్సి ఉండడంతో ఈనెల 11 నుంచి 17 వరకు ఆర్జిత సేవలు రద్దు చేస్తున్నామని, సాయంత్రం 7 గంటల వరకు మాత్రమే దర్శనాలు లభిస్తాయని ఈఓ చెప్పారు. అలాగే ధనుర్మాసోత్సవాల్లో భాగంగా 12న కూడారై ఉత్సవం పురస్కరించుకుని ఉదయం 8.30 నుంచి 9. 30 గంటల వరకు దర్శనాలు నిలిపివేస్తామని చెప్పారు.

అప్పన్నను దర్శించుకున్న పార్లమెంటరీ కమిటీ సభ్యులు

సింహాచలం, జనవరి 10 : వరాహలక్ష్మీనృసింహస్వామిని పార్లమెంటరీ కమిటీ ఆన్ ఎనర్జీకి చెందిన ఎంపీలు రజ్వేర్ సింగ్, కిషన్ కపూర్, సంయుక్త కార్యదర్శి ఆర్‌కే సూర్యనారాయణ (ఐఏఎస్), ఎంఓపి అండ్ ఎన్‌జీ డైరెక్టర్లు దీపిక, కుర్మోహన్ సింగ్ అరోర, తదితరులు బుధవారం దర్శించుకున్నారు. వారికి దేవస్థానం ఈఓ సింగాల శ్రీనివాసమూర్తి అధికార లాంఛనాలతో ఆహ్వానం పలికారు. కప్పస్తంభ ఆలింగనం చేసుకున్న సభ్యుల గోత్రనామాలతో అంతరాలయంలో అర్చకులు పూజలు చేసి శేష వస్త్రాలను పర్యవేట్టంగా చుట్టారు. గోదాదేవి అమ్మవారి దర్శనం అనంతరం పండితులు వేదాశీర్వచనాలను, శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు.

డంపింగ్ యార్డులను తలపిస్తున్న వీధులు



సాగర్‌నగర్‌లోని ఓ వీధిలో పేరుకుపోయిన చెత్త

సాగర్‌నగర్,జనవరి 10 : పారిశుధ్య కార్మికుల సమ్మె నేపథ్యంలో సాగర్‌నగర్ లోని వీధులు డంపింగ్ యార్డులనుతలపిస్తున్నాయి. రోజుల తరబడి కార్మికులు సమ్మెలో ఉండడంతో వీధులన్నీ చెత్త కుప్పలతో నిండిపోతున్నాయి. వ్యర్థాల నుంచి విపరీతమైన దుర్వాసన వస్తుండడంతో స్థానికులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ఈగలు, దోమల వ్యాప్తితో వ్యాధులు వ్యాప్తి చెందుతాయని భయపడుతున్నారు.

వైభవంగా ధనుర్మాసోత్సవాలు

సింహాచలం, జనవరి 10 : సింహగిరి కొండ దిగువ పద్మావతి, అలిమేల్‌మంగా సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం వేకువజామున సుప్రభాత సేవ, ప్రభాత ఆరాధనలు, షోడశోపచారాల సమర్పణలు యథావిధిగా పూర్తిచేశారు. అనంతరం అర్చకులు ఉత్సవమూర్తులను పలు రకాల పరిమళభరిత పుష్పమాలికలతో శోభాయమానంగా అలంకరించి వేదికపై ఉంచారు. విశేష పూజల అనంతరం గోదాదేవి రచించిన తిరుప్పావైలోని 25వ పాశురాన్ని విన్నపం చేశారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు తరలిరండి : ఎంపీ ఎంవీవీ

ఆరిలోవ, జనవరి 10 : విజయవాడలో ఈనెల 19న జరిగే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని వైసీపీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన పదో వార్డులోని రవీంద్రనగర్‌లో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేడ్కర్ సామాజిక న్యాయం కోసం అలుపెరగని పోరాటం చేశారన్నారు. ఆయన్ను యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అనంతరం రవీంద్రనగర్, శాంతినగర్, ఎస్‌బిజీనగర్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నగర ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోని శివరామకృష్ణ, అల్లంపల్లి రాజబాబు, కె. రామన్నపాత్రుడు, బొండా శ్రీనివాస్, బొక్కర శేఖర్, పతివాడ కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

వార్డుల్లో సంక్రాంతి శోభ

మధురవాడ, జనవరి 10 : ధనుర్మాసం వచ్చిందంటే పల్లెల్లో సంక్రాంతి శోభ కనిపిస్తుంది. నెల గంట పెట్టడంతో మొదలైన ఈ సందడి కనుమ వరకు కొనసాగుతోంది. మధురవాడ పరిసరాల్లోని గ్రామాల్లో సంక్రాంతి సందడి మొదలైంది. వేకువనే లేచి మహిళలు ఇంటి ముద్దు సంక్రాంతి ముగ్గులు వేయడంతో పాటు గొబ్బెమ్మలు అలంకరిస్తున్నారు. వీధుల్లో చీకటి పొరలు వీడక ముందే హరిదాసులు ఇంటి ముంగటికి వస్తున్నారు. వీరితో పాటు డూడూ బసవన్న అంటూ గంగిరెద్దుల వారు ఇంటింటికి తిరుగుతున్నారు. వీటన్నింటితో గ్రామీణులు సంక్రాంతి పండుగ ఆనందాలను ముందుగానే ఆస్వాదిస్తున్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

19వ వార్డులో 'భవిష్యత్తుకు గ్యారంటీ'

పెదవాల్తేరు/ఆరిలోవ, జనవరి 9 : జీవీఎంసీ 19వ వార్డు పెదజాలారిపేటలో కార్పొరేటర్ నొల్లి నూకరత్న ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వస్తే అమలు చేయనున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తేడ్డు రాజు, తదితరులు పాల్గొన్నారు. అలాగే 11వ వార్డు డ్రైవర్స్ కాలనీ, ముస్తాఫా కాలనీల్లో వార్డు అధ్యక్షుడు ముగడ రాజారావు ఇంటింటికి వెళ్లి చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బోద రాజేశ్వరి, నింగిబోతు అప్పారావు, కొల్లి యర్రాజీ, లొడగల రమణ పాల్గొన్నారు.

తాటితూరులో టీడీపీ ప్రజా వేదిక



మాట్లాడుతున్న పార్టీ నాయకుడు కోరాడ రాజబాబు

భీమునిపట్నం (రూరల్), జనవరి 10 : తాటితూరులో టీడీపీ నాయకులు బుధవారం రాత్రి ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కోరాడ రాజబాబు మాట్లాడుతూ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. అనంతరం ప్రజలు పలు సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. పార్టీ మండల అధ్యక్షుడు డి. అప్పలనరసింహరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పి రాంబాబు, మాజీ సర్పంచులు అల్లు చిన్నయ్య, కొమర రాము, చింతపల్లి రమణ, జనసేన నాయకుడు పల్లంటి అప్పలరాజు, హేమంత్ పాల్గొన్నారు.

అడివివరం సొసైటీ సభ్యులకు డివిడెంట్లు

సింహాచలం, జనవరి 10 : అడివివరం సహకార పరపతి సంఘం సాధారణ సభ్యులకు సంక్రాంతి కానుకగా లాభాల్లో వాటాను డివిడెంట్ల రూపంలో సొసైటీ పాలక మండలి అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి బుధవారం పంపిణీ చేశారు. ఈనెల 7న జరిగిన మహాజన సభ తీర్మానం మేరకు డిపాజిట్లపై 20 శాతం, త్రిఫ్ట్ డిపాజిట్లపై 8 శాతం అందజేయడంతో పాటు నూతన క్యాలెండర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి ఉపాధ్యక్షుడు బంటుబిల్లి మహేష్, సభ్యులు కొలుసు గురునాధరావు, బోర ప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'దివ్యాంగులకు తీరని అన్యాయం'

పద్మనాభం (రూరల్), జనవరి 10 : వైసీపీ పాలనలో దివ్యాంగులకు తీరని అన్యాయం జరుగుతుం దని టీడీపీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కురిమిన లీలావతి అన్నారు. బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. వైసీపీ ప్రభుత్వం నాలుగున్నరేళ్లలో దివ్యాంగుల సంక్షేమంపై నిర్లక్ష్యం వహించిదని ఆరోపించారు. సామాజిక పింఛన్లను నెలకు రూ. 3 వేలు చేసిన ప్రభుత్వం దివ్యాంగుల పింఛన్ల గురించి పట్టించుకోకపోవడం దారుణమన్నారు. టీడీపీ హయాంలో దివ్యాంగులకు ప్రత్యేక పింఛన్‌తో పాటు రాయితీతో కూడిన రుణాలు అందించారని గుర్తుచేశారు.

ఏయూలో వెస్టర్న్ ఆస్ట్రేలియన్ కార్నర్ సాఫ్ట్ లాంచ్ ప్రారంభం

వెంకోజీపాలెం, జనవరి 10 : ఏయూలో వెస్టర్న్ ఆస్ట్రేలియన్ కార్నర్ సాఫ్ట్ లాంచ్ బుధవారం ప్రారంభించారు. ఏయూ ఇన్‌చార్జి వీసీ ఆచార్య కె. సమత, యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా ప్రో చాన్సలర్ జెన్నీఫర్ హోవెల్ దీన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి వీసీ సమత మాట్లాడుతూ ఏయూలో అనుభవజ్ఞులైన బోధనా సిబ్బంది, ప్రయోగశాలలు, గ్రంథాలయం వంటి వసతులు ఉన్నాయని, 1084 మంది 58 దేశాలకు చెందిన విదేశీ విద్యార్థులు ఇక్కడ చదువుతున్నారని తెలిపారు. ఆస్ట్రేలియా వర్సిటీ ప్రోచాన్సలర్ జెన్నీఫర్ హోవెల్ మాట్లాడుతూ విభిన్న రంగాల్లో ఏయూతో కలిసి పనిచేస్తామన్నారు.రెండు వర్సిటీలు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని కోరారు. ఏయూలో నిర్వహిస్తున్న కోర్సులు, వసతులు, విదేశీ విశ్వవిద్యాలయాలతో అవగాహన ఒప్పందాలు తదితర అంశాలపై ఓఎస్‌డీ ఆచార్య కృష్ణమోహన్ వివరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం. జేమ్స్ స్టీఫెన్, గవర్నమెంట్ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ట్రేడ్ కమిషనర్ (ఇండియా-గల్ఫ్) నవీద్ చౌదరి, ఇన్వెస్ట్ అండ్ ట్రేడ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా ఎడ్యుకేషన్ బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్ ఆంటోని జోసెఫ్‌ఏయూ కళాశాలల ప్రిన్సిపాళ్లు భట్టి, విజయలక్ష్మి,రాజేంద్రప్రసాద్, నరసింహారావు, శశిభూషణరావు, శోభశ్రీ పాల్గొన్నారు.

ఆలయాల్లో నీరాటోత్సవం

వెంకోజీపాలెం, జనవరి 10 : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఎంవీపీ త్రిమూర్తిక ఆలయంలో బుధవారం నీరాటోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గోదాదేవికి ప్రత్యేక పూజలు జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి ఎం. సావిత్రి, కోశాధికారి కె.సుబ్బారాయుడు, మేనేజర్ సన్యాసిరావు పాల్గొన్నారు. అలాగే కొత్త వెంకోజీపాలెంలోని సీతారామ ఆలయంలో ఉన్న వైభవ వెంకటేశ్వరస్వామి ఆలయంలోనూ నీరాటోత్సవం ప్రారంభించారు. శ్రీవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు.



యంత్రంలో భవనాన్ని కూల్చివేస్తున్న దృశ్యం

చరిత్ర పుటల్లోకి 'పుష్కరిణి సత్రం'

సింహాచలం, జనవరి 10 : వరాహలక్ష్మీనృసింహస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు నాలుగున్నర దశాబ్దాల పాటు వసతి అందించిన పుష్కరిణి సత్రం ఇకపై చరిత్ర పుటల్లో మాత్రమే కనిపించనుంది. 1976 డిసెంబరు 8న అప్పటి ముఖ్యమంతి జలగం వెంగళరావు చేతుల మీదుగా ఈ సత్రాన్ని ప్రారంభించారు. 30 గదులతో ఉన్న సత్రం తొలుత ఒక గది రూ. 50లకు, తరువాత రూ.100 లకు చొప్పున అద్దెకు ఇచ్చేవారు. వేలాది మంది భక్తులు రాత్రి వేళ ఇక్కడ బస చేసేవారు. 47 ఏళ్ల భక్తులకు సేవలందించిన సత్రం తాజాగా కూల్చివేత బారినపడింది. కేంద్ర పర్యాటక శాఖ అభివృద్ధి పనుల్లో భాగంగా బుధవారం సత్రాన్ని తొలగించింది. ఇక్కడ ప్రసాద్ పథకం కింద అధునాతన సౌకర్యాలతో నూతన భవనాలు నిర్మించనున్నారు. రెండు బ్లాకులుగా ఉన్న సత్రం మధ్యలోని పుష్కరిణిలో ఏటా వసంతోత్సవం జరుగుతుంది. ఈ మండపాన్ని మాత్రం యథావిధిగా వదిలిపెట్టి, మిగతా ప్రాంతాన్ని కూల్చివేశారు.

పారిశుధ్య కార్మికుల వంటావార్పు

కొమ్మాది/ఎంవీపీ కాలనీ, జనవరి 10 : పారిశుధ్య కార్మికులు ఇరవై రోజులుగా సమ్మె చేస్తున్నా. ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా దారుణమని టీడీపీ జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు గరె గురునాథ్ అన్నారు. సమ్మెలో భాగంగా పారిశుధ్య కార్మికులు బుధవారం పీఎంపాలెం కాలనీలో వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు జనసేన అధ్యక్షుడు సంతోష్ నాయడు, రెడ్డి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. ఎంవీపీ కాలనీలో కార్మికులు భిక్షాటన చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సంఘం అధ్యక్షుడు ప్రకాశ్‌రావు, ప్రధాన కార్యదర్శి గణేష్, వెంకటేశ్వర్లు, రమణ తదితరులు పాల్గొన్నారు.

అప్పన్నకు సహస్రనామ తులసీ దళార్చన

సింహాచలం, జనవరి 10 : వరాహలక్ష్మీనృసింహస్వామికి ఆర్జిత సేవల్లో భాగంగా బుధవారం సహస్రనామ తులసీ దళార్చన నిర్వహించారు. వేకువజామున స్వామివారిని మేల్కొలిపి సుప్రభాతసేవ, ప్రభాత ఆరాధనలు జరిపారు. ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని భూ, నీలాదేవి సమేతంగా రజిత వేదికపై అధిష్ఠింపజేశారు. భక్తుల గోత్రనామాలతో సంకల్పించి విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనములు చేసి షోడశోపచారాలు సమర్పించారు. నృసింహ సహస్రనామావళి పఠిస్తూ అన్ని నామాలకు పవిత్ర తులసీ దళాలతో అర్చన చేశారు. అనంతరం అదే వేదికపై కల్యాణ క్రతువు రిపారు. మంత్రపుష్పం, కర్పూర నీరాజనాలిచ్చిన తరువాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

టీడీపీ, జనసేన కూటమి గెలుపు ఖాయం : సందీప్



సమావేశంలో మాట్లాడుతున్న సందీప్

మధురవాడ,జనవరి 10 : వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన కూటమి గెలుపు ఖాయమని భీమిలి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జి పంచకర్ల సందీప్ అన్నారు. బుధవారం ఏడో వార్డు పిల్లకోమటివానిపాలెంలో ఆయన ముఖ్య కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల జనసేన ఏడో వార్డు అధ్యక్షుడిగా నియమితులైన నాగోతి నరసింహనాయుడ్ని పరిచయం చేశారు. అనంతరం సందీప్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికలు చాలా కీలకమైనవని, ఒక్క ఓటు కూడా వృథా కాకుండా చూడాలని చెప్పారు. ఓటర్ల నమోదుతో అర్హులైన వారికి ఓటు హక్కు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు కృష్ణయ్య, పిళ్లా శ్రీను, పేకేటి శ్రీను, త్రినాథ్, చిన్న, శివ, నాని, శంకర్, గంగరాజు పాల్గొన్నారు.

14న బీచ్ రోడ్డులో భోగి వేడుకలు

మద్దిలపాలెం, జనవరి 10 : ఆవు పేడ పిడకలు, నెయ్యి, ముద్ద హారతితో మాత్రమే భోగి మంటలు వేయాలని గోఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దాట్ల సుబ్రహ్మణ్యవర్మ చెప్పారు. బుధవారం ఆయన శివాజీపాలెంలోని ఆ సంఘం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.చెక్క ముక్కలు, టైర్లు, ప్లాస్టిక్ వస్తువులపై పెట్రోల్ వేసి మంటలు వేసి కాలుష్యం పెంచవద్దని కోరారు. వ్యవసాయ శాస్త్రవేత్త అశోక్‌కుమార్ మాట్లాడుతూ పర్యావరణ హితమైన భోగి పండుగను ఈనెల 14న బీచ్ రోడ్డు వైఎంసీఏ వద్ద నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు మురళీధర్, సలాది కృష్ణయ్య, గ్రీన్ క్లైమేట్ సభ్యుడు జేవీ రత్నం పాల్గొన్నారు.

నిత్యాన్నప్రసాద పథకానికి రూ. 2 లక్షల విరాళాలు



విరాళం అందజేస్తున్న దాత మురళీకృష్ణ

సింహాచలం, జనవరి 10 : వరాహలక్ష్మీనృసింహస్వామి నిత్యాన్న ప్రసాద పథకానికి ఇద్దరు దాతలు బుధవారం రూ.2లక్షలు విరాళంగా సమర్పించారు. 98వ వార్డుకు చెందిన నండూరి వెంకట శ్రీనివాస శ్రీహర్ష తరపున తల్లిదండ్రులు ఎన్‌వీ మురళీకృష్ణ దంపతులు రూ.1,00,116లను చెక్కు రూపంలో దేవాలయ పర్యవేక్షణాధికారి వెంకటరమణకు, మాధవధార ప్రాంతానికి చెందిన వి.శ్రీరామ్, జయలక్ష్మి దంపతులు రూ.లక్షను నగదు రూపంలో అన్నప్రసాద విభాగం ఏఈఓ పాలూరి నరసింగరావుకు అందజేశారు.

హిందీ అభ్యసనతో ఉపాధి అవకాశాలు

భీమునిపట్నం, జనవరి 10 : హిందీ నేర్చుకోవడం వల్ల ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని ఆదర్శ హిందీ ప్రేమి మండలి గౌరవాధ్యక్షుడు గంటా నూకరాజు అన్నారు. బుధవారం బీచ్ రోడ్‌లోని జీఎస్ఆర్ భవన్‌లో కృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహించిన 49వ జాతీయ హిందీ దివస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. హిందీ నేర్చుకోవడం వల్ల దేశంలోని ఎన్నో రాష్ట్రాల్లో ఉపాధి లభిస్తుందన్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు జరిపారు.

జాతీయ నెట్ బాల్ పోటీలకు బాలికల ఎంపిక

భీమునిపట్నం, జనవరి 10 : పట్టణంలోని ది సన్ స్కూల్ బాలికలు ఎన్.నిహారిక, జి. నిఖిత తెలంగాణలోని మహబూబ్‌నగర్‌లో గురువారం నుంచి ఈనెల 17వ తేదీ వరకూ జరిగే సెకండ్ ఫాస్ట్ సీనియర్ నేషనల్ నెట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికయ్యారు. ఈమేరకు పాఠశాల కరస్పాండెంట్ కైతపల్లి శ్రీనివాసరావు ఒక ప్రకటన విడుదల చేశారు.

చోరీలపై అప్రమత్తం : ఎస్ఐ

తగరపువలస, జనవరి 10 : అపార్టుమెంటువాసులు తప్పనిసరిగా సిసి కెమెరాలు పెట్టుకోవాలని క్రైమ్ ఎస్ఐ సూర్యప్రకాష్ సూచించారు. బుధవారం సాయంత్రం ఆయన తగరపువలస సబ్బివానిపేటలో అపార్టుమెంటువాసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్రాంతి సమయంలో నేరాలు ఎక్కువగా జరుగుతాయని, అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.

రోలర్ స్కేటింగ్ క్రీడాకారిణికి ఆర్థిక సాయం

భీమునిపట్నం (రూరల్), జనవరి 10 : అంతర్జాతీయ రోలర్ స్కేటింగ్ పోటీల్లో ప్రతిభ చూపిన సాహితికి దీవీస్ ప్రతినిధులు బుధవారం తమ కార్యాలయంలో రూ. 3.85 లక్షల చెక్కు అందజేశారు.జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో సాహితి బహుమతులు పొందినందుకు ఈ ప్రోత్సాహాన్ని అందించామని దీవీస్ యాజమాన్య ప్రతినిధులు చెప్పారు.

అప్పికొండ సముద్ర తీరంలో అస్థిపంజరం

కూర్మన్నపాలెం, జనవరి 10 : అప్పికొండ సముద్ర తీరానికి బుధవారం అస్థిపంజరం కొట్టుకువచ్చింది.దీన్ని గుర్తించిన పలువురు పర్యాటకులు భయాందోళనకు గురై దువ్వాడ పోలీసులకు సమాచారం అందించారు. సీఐ శ్రీనివాసరావు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని అస్థిపంజరాన్ని పరిశీలించి, వైద్య పరీక్షల నిమిత్తం పంపారు.

15న మకర జ్యోతి దర్శనం

భీమునిపట్నం, జనవరి 10 : బీచ్‌రోడ్‌లో వున్న అయ్యప్పస్వామి ఆలయం వద్ద ఈనెల 15న సాయంత్రం 6.18 నిమిషాలకు కర్పూర మకర జ్యోతి దర్శనం జరగనున్నట్టు స్థానిక శ్రీవీరాంజనేయ అయ్యప్ప స్వామి సేవా సంఘం కమిటీ సభ్యులు తెలిపారు. బుధవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు.